RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 2 | సంచిక : 287 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | మంగళవారం, మే, 6, 2025 | పేజీలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 2 | ISSUE NO : 287 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Tuesday, May,6, 2025 | PAGES : 8 RS : 4 /- |



ప్రతీకారం తీర్చుకోవడానికి

## ప్లాన్ రెడీ?

### మోదీతో రక్షణ శాఖ కార్యదర్శి భేటీ

న్యూఢిల్లీ, : పహల్గాం టెర్రర్ అటాక్ నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాయాది గత 11 రోజులుగా ఎల్‌వోసీ వెంట కవ్వింపు చర్యలకు పాల్పడుతోంది. జమ్మూకశ్మీర్‌లోని కుప్వారా, బారాముల్లా, పూంచ్, రాజౌరి, మెంధార్, నౌషేరా, సుందర్‌బాని, అఖ్నూర్‌లో ఉన్న భారత పోస్టులపై కాల్పులకు తెగబడగా భద్రతా బలగాలు ధీటుగా బదులిస్తున్నాయి.



తెలంగాణ రోడ్ల అభివృద్ధికి

## కట్టుబడి ఉన్నా

కుమ్రంభీమ్ ,తెలంగాణ దిశ: తెలంగాణలో రోడ్ల అభివృద్ధి బాధ్యత తనదని..అయితే నీటి సంరోణ ద్వారా భవిష్యత్ తరాలకు మనం నీటి నిల్వలు అందించాల్సి ఉందని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఈ బాధ్యతను స్వీకరిం చాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మంత్రి గడ్కరీ కోరారు. విదర్భ ప్రాంతంలో నీటి నిల్వల ప్రాజెక్టులు చేపట్టి విజయం సాధించామని అన్నారు. వ్యవసాయం, ఉపాధి, రవాణా, మౌలిక వసతులు అనే 4 అంశాలు దేశాభివృద్ధిని నిర్దేశిస్తాయన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉందని తెలిపారు. కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్‌లో సభావేదికపై నుంచి జాతీయ రహదారులను ఆయన ప్రారంభించారు. రూ.3,900 కోట్ల విలువైన పనులను మొదలుపెట్టి మాట్లాడారు.ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు- చేసిన బహిరంగ సభా వేదిక పైనుంచే 7 జాతీయరహదారులు ప్రారంభించారు. ఆదిలాబాద్ జిల్లాకు ప్రత్యేక చరిత్ర ఉందని, భూమికోసం, భుక్తి కోసం.. జిల్లా ప్రజలు ఎన్నో పోరాటాలు చేశారని, ఆదిలాబాద్ సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిందని, ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు.




- రోడ్డు కనెక్టివిటీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం
- రూ.3,900 కోట్ల విలువైన పనులకు ప్రారంభం
- నీటి సంరక్షణ పథకాలతో రైతులకు మేలు
- ఈ దశగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలి
- కాగజ్‌నరగ్ వేదికగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ



విదేశాల్లో నిర్మించిన చిత్రాలపై

## 100% సుంకం..

### ఆ జైలు తిరిగి ప్రారంభిస్తాం

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన సుంకాల విషయంలో ఇప్పటికే అనేక దేశాలు అసంతృప్తితో ఉన్నాయి. ఇదే సమయంలో తాజాగా రెండు సంచలన ప్రకటనలు చేశారు. ఈ క్రమంలో మొదటిది విదేశాల్లో నిర్మించిన అన్ని సినిమాలపై 100 శాతం సుంకం విధించడం, రెండోది 60 ఏళ్లకు పైగా మూతపడి ఉన్న కాలిఫోర్నియాలోని ఆల్కాట్రాజ్ జైలును పునఃప్రారంభించి, విస్తరించడం. ఈ రెండు నిర్ణయాల గురించి ట్రంప్ ట్రూత్ సోషల్ ప్లాట్‌ఫాం ద్వారా పోస్ట్ చేసి వెల్లడించారు.



మరో ముద్దుగుమ్మ

## ఆగమనం!

### మిస్ పోర్చుగల్‌కు ఘన స్వాగతం

హైదరాబాద్,తెలంగాణ దిశ: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతు న్న మిస్ వరల్డ్-2025 పోటీల్లో పాల్గొనేందుకు వివిధ దేశాల సుందరీమణులు హైదరాబాద్‌కు చేరుకుంటున్నారు. కొన్ని రోజుల్లో ఈవెంట్ జరగనుండటంతో ప్రపంచ దేశాల ముద్దుగు మ్మలు ఒక్కొక్కరుగా అడుగుపెడుతున్నారు. ఇప్పటికే పలు దేశాల బ్యూటీలు భాగ్యనరంలో వాలిపోయారు. తాజాగా మిస్ పోర్చుగల్ అమేలియా బాప్టిస్టా ఆంటోనియో హైదరాబా ద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్టులో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలతో అధికారులు స్వాగతం పలికారు. ఈ నెల 10వ తేదీ నుంచి 31వ తేదీ వరకు హైదరాబాద్ వేదికగా మిస్ వరల్డ్ పోటీలు జరగనున్న విషయం తెలిసిందే.




నస్పూర్ ఎస్ఐకి

## రియల్ హీరో అవార్డ్ !

నస్పూర్,తెలంగాణ దిశ: హైదరాబాదులోని కమాండ్ కంట్రోల్ సెంటర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంచిర్యాల జిల్లా నస్పూర్ ఎస్సై ఉపేందర్ కు తెలంగాణ పోలీస్ రియల్ హీరో అవార్డును అందజేశారు. ప్రాణాలను పణంగా పెట్టి నేరస్థుడిని పట్టుకోవడంలో ఆయన చేసిన సేవలకు గాను మంచిర్యాల జిల్లా నస్పూర్‌కు ఎస్ఐ ఉపేందర్‌కు ఉత్తమ అవార్డును ప్రదానం చేశారు. ఉపేందర్ టాస్క్ ఫోర్స్ లో ఎస్ ఐగా పనిచేస్తున్న సమయంలో..

హైదరాబాద్,తెలంగాణ దిశ: ఆర్టీసీ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నదని, సమస్యలు తగ్గుతున్నాయని, ఇలాంటి దశలో సమ్మె చేయవద్దని ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ సిబ్బంది సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని చెప్పారు. సమస్యలను ఎప్పుడైనా ప్రభుత్వం దృష్టికి తీసుకురావచ్చని, వినడానికి సీఎం, తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. హైదరాబాద్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ఆర్టీసీ సంఘాల నేతలు మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఆర్టీసీ సమస్యలపై, ఆర్టీసీ సంక్షేమం కోరే ఎవరైనా నేడు, రేపు ఎప్పుడైనా కలిసి సమస్యలు చెప్పవచ్చని, తాను ఎప్పుడూ అందుబాటులోనే ఉంటానన్నారు. ఆర్టీసీ సమస్యలు వినడానికి ముఖ్యమంత్రి కార్యాలయం తలుపులు కూడా ఎప్పుడూ తెరిచే ఉంటాయని చెప్పారు. ఆర్టీసీ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం, ప్రయాణికుల సౌకర్యం.. ఈ మూడింటికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. సంస్థ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నది. సమస్యలు తొలుగుతున్నాయి. సమ్మె చేయవద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి చేస్తున్న. మీ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి, వాటి పరిష్కారానికి చొరవ తీసుకుంటా. ఆర్టీసీకి 16 నెలలుగా ఎన్నో మంచి కార్యక్రమాలు చేశాం. ఒక్కటైన ఇబ్బంది పెట్టామా. ఆర్టీసీ సమ్మె చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారని మంత్రి అన్నారు. ఆర్టీసీ ఉద్యోగులకు 2013 నుంచి చెల్లించాల్సిన బాండ్ మొత్తం రూ.400 కోట్లు చెల్లించామని తెలిపారు. 2017 పే స్కేల్ 21 శాతం ఇచ్చామని గుర్తుచేశారు. దీనివల్ల సంవత్సరానికి రూ.412 కోట్లు భారం పడుతుంది.




సంస్థ ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నది..

ఇలాంటి దశలో..

## సమ్మె చేయొద్దు

### ఆర్టీసీ కార్మికులకు మంత్రి పొన్నం విజ్ఞప్తి



కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు

## రోడ్డు కనెక్టివిటీ

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి

కుమ్రంభీమ్ ఆసిఫాబాద్,తెలంగాణ దిశ: కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు కనెక్టివిటీనే లక్ష్యమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో రూ. 3,694.4 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు జరిగాయని, హైవేల విస్తరణ వల్ల రోడ్డు ప్రమదాలు తగ్గాయని.. సమయం తగ్గిందని అన్నారు.తెలంగాణలో హైవేల నిర్మాణ పనులకు...కేంద్రం రూ. 1.25 లక్షల కోట్లు-కేటాయించిందని తెలిపారు. రోడ్డు, రైల్వే, విమాన కనెక్టివిటీ పెంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. హైవేల విస్తీర్ణం 5 వేల కిలోమీటర్లు దాటిందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. గడ్కరీతో కలసి ఆయన కాగజ్‌నగర్ సభలో పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో

## మరణాలు

సిద్దిపేట,మే5,తెలంగాణ దిశ: ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జరుగు తున్న రైతు మరణాలు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. ఈ మరణాలకు ముఖ్యమంత్రి, వ్యవ సాయ శాఖ మంత్రి బాధ్యులని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు రైతు మహోత్స వాలు నిర్వహించడం సిగ్గు చేటుని విమర్శించారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం నాడు హరీశ్‌రావు పరిశీలించారు.

ఈ సందర్భంగా రైతులను పరామ ర్శించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఈ ప్రభుత్వానికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ, అన్నదాతల ఆవేదనపై లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అందాల పోటీలపై పోటీపడి సమీక్షలు నిర్వహిస్తున్న నాయకులకు, కొనుగోలు కేంద్రాల్లోనే కుప్పకూలుతున్న రైతున్నల గుండె కోత వినిపించడం లేదా? అని ప్రశ్నించారు. సాగునీళ్లు అందించడంలో, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో, కొనుగోలుచేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని అన్నారు. రాష్ట్రంలో ఎక్కడ కూడా ధాన్యం కొనలేదని.. రోజుల తరబడి ధాన్యం కొనుగోలు కోసం ఎదురుచూస్తూ రైతులు దయనీయ పరిస్థితిలో ఉన్నారని హరీశ్‌రావు తెలిపారు. ధాన్యం కుప్పలపైన ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏప్రిల్ 15న జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం దూలూరు వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో జలపతిరెడ్డి అనే రైతు మృతి చెందాడని, ఏప్రిల్ 21న మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం చెర్లపాలెం ధాన్యం కొనుగోలు కేంద్రంలో హనుమండ్ల ప్రేమలత అనే మహిళా రైతు హఠాన్మరణం చెందిందని, ఏప్రిల్ 22న మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మదనతుర్తి కొనుగోలు కేంద్రంలో బీరు వెంక న్న ప్రాణాలు కోల్పోయాడని,..



- ఇవన్నీ ప్రభుత్వ హత్యుగానే గుర్తించాలి
- ఎక్కడా ముందుకు సాగని ధాన్యం కొనుగోళ్లు
- అకాల వర్షాలతో తడిసిన ధాన్యం కొనాలి
- అందాలపోటీపై ఉన్నశ్రద్ధ రైతులపైనా పెట్టండి
- బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

# డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీలకు మౌలిక వసతులను కల్పించాలి

## - ఎమ్మెల్యే వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 05, (తెలంగాణ దిశ)** :డబల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీలకు తక్షణమే మౌలిక వసతులు కల్పించాలని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అధికారులను కోరారు. సోమవారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కాలనీలలో నెలకొని ఉన్న మౌలిక వసతుల సమస్యలపై అధికారులు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు కనీస అవసరాలను అందించడంలో ప్రభుత్వం అలసత్వం వహించడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. మౌలిక వసతుల కల్పనలో భాగంగా మంచినీటి సరఫరా, పారిశుద్ధ్య నిర్వహణ, విద్యుత్ సరఫరా, వీధి దీపాల ఏర్పాటు, రవాణా సౌకర్యం, ప్రార్థన మందిరాల నిర్మాణానికి స్థలాల కేటాయింపు వంటి సమస్యలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని అన్నారు. ముఖ్యంగా వేసవిని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి సమస్య కలగకుండా రోజుకు రెండు సార్లు నీటిని విడుదల చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్ సమస్యలలో భాగంగా వీధి దీపాల ఏర్పాటు, ట్రాన్స్ ఫార్మర్లు కు ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. లబ్ధిదారులకు సొంతింటి ధీమాను కల్పించడంలో భాగంగా ఇంటి నెంబర్ల కేటాయించాలన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోని లబ్ధిదారులకు ప్రార్థనలకై దేవాలయానికి, మసీదు, చర్చి వంటి ప్రార్థన మందిరాల నిర్మాణానికి స్థలం కేటాయించాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ బోర్డు, జలమండలి, విద్యుత్, మున్సిపాలిటీ, ఇంజనీరింగ్, వివిధ శాఖల అధికారులు, నిజాంపేట్, బాచుపల్లి, కైసర్ నగర్, దుండిగల్, డి. పోచంపల్లి, బహదూర్ పల్లి ప్రాంతాలకు చెందిన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చర్లపల్లి రైల్వే టెర్మినల్ నిర్మాణంలో నాణ్యత లోపం



## - ప్రజాధనం దుర్వినియోగంపై చర్లపల్లి రైల్వే స్టేషన్ ఎదుట సిపిఎం నిరసన
## - సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
## - సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యం

**చర్లపల్లి, మే 05, (తెలంగాణ దిశ)** :చర్లపల్లి రైల్వే టెర్మినల్ నిర్మాణంలో నాణ్యత లోపంపై సమగ్రవిచారణ జరిపించారని కోరుతూ రైల్వే టర్మినల్ ఎదుట సిపిఎం పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. శనివారం కురిసిన చిన్న వర్షానికే రైల్వే స్టేషన్ ప్రధాన టెర్మినల్ భవనంలో లోపాలు బయట పడటంతో రైల్వే అధికారులపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి పి. సత్యం మాట్లాడుతూ చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను కోట్లాది రూపాయల వ్యయంతో అత్యాధునిక సదుపాయాలతో నిర్మించినట్లు అధికారులు చెబుతున్నా, నిజంగా అక్కడ నిర్మాణనాణ్యత తీవ్రంగా సందేహాస్పదంగా ఉందన్నారు. మూడు నెలల క్రితమే ఎంతో అట్టహాసంగా ప్రారంభించిన ఈ స్టేషన్‌ను కేంద్ర ప్రభుత్వం భారీ వ్యయంతో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన రైల్వే టర్మినల్లో ఇటువంటి లోపాలు వెలుగులోకి రావడం ఆందోళన కలిగిస్తోందన్నారు. కానీకొద్ది వర్షానికే ప్రధానటెర్మినల్ భవనం లోపాలు బయటపడటంతో నిర్మాణ నాణ్యతపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ప్రయాణికుల భద్రతకు ఇది ప్రమాదకరమని, వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జె. చంద్రశేఖర్, ఎర్ర అశోక్, జి. శ్రీనివాసులు, ఐలాపురం రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యుడు జె. వెంకన్న నాయకులు గణేష్, చంద్రశేఖర్, కార్తీక్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి కృషితోనే దేశానికి ఆదర్శంగా నిలిచిన కులగణన

## - సంవిధాన్ బచావో బైక్ ర్యాలీ, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యవర్గ సమావేశం





**అల్వాల్, మే 05, (తెలంగాణ దిశ)** :సీఎం రేవంత్‌రెడ్డి ఎంతో ముందు చూపుతో రాష్ట్రంలో చేపట్టిన కుల గణన దేశానికి ఆదర్శంగా నిలిచిందని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆలోచనకు అనుగుణంగా రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రజా పాలన అందిస్తున్నారని అన్నారు. మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్ రావు ఆధ్వర్యంలో జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అల్వాల్ పట్టణంలో రాజీవ్ గాంధీ విగ్రహం నుండి విబిఆర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎఐసిసి కార్యదర్శి విశ్వనాథ్, జిల్లా పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కో ఆర్డినేటర్లు బండ్రు శోభారాణి, ఉజ్మ శాకీర్, పారిజాత నర్సింహ రెడ్డి, మలిపెద్ది సుధీర్ రెడ్డి, కూన శ్రీశైలం, మందుముల పరమేశ్వర్‌రెడ్డి, తోటకూర వజ్రేష్ యాదవ్, కోలన్ హనుమంత్ రెడ్డి, బండి రమేష్, నర్సారెడ్డి భూపతిరెడ్డి, శ్రీరంగం సత్యం, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు రాజనోళ్ల లక్ష్మి తదితరులు హాజరయ్యారయ్యారు. ప్రజాపాలనలో సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు సైతం ఆదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. పేదలకు సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, గృహా జ్యోతి, మహిళలకు ఆర్టీసీ లో ఉచిత ప్రయాణం వంటి పథకాలు చరిత్రలో నిలిచిపోతాయన్నారు.

# వరద నీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తాం

## - బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 05, (తెలంగాణ దిశ)** :గాజుల రామారం డివిజన్ "ఒక్షిత హిల్ వ్యూ" కాలనీలో నెలకొన్న భూగర్భ డ్రైనేజీ, వరదనీటి సమస్యను అధికారులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో నెలకొని భూగర్భ డ్రైనేజీ, వరద నీటి సమస్యకు యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసి ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శాశ్వతంగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎస్ఈ చెన్నారెడ్డి, ఈఈ కిష్టప్ప, వాటర్ వర్క్స్ అధికారులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, ఒక్షిత హిల్ వ్యూ సంక్షేమ సంఘం అధ్యక్షులు కృష్ణ, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# జై జవాన్ కాలనీలోని పది కమర్షియల్ షట్టర్స్ స్వాధీన పరుచుకునేది ఎప్పుడు?



**కాప్రా, మే 05, (తెలంగాణ దిశ)** :కాప్రా సర్కిల్ పరిధి డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ జై జవాన్ కాలనీలో జిహెచ్ఎంసికి సంబంధించిన పది కమర్షియల్ షట్టర్స్ ను స్వాధీనం చేసుకోవాలని జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ జగన్ కు సోమవారం కాప్రా సర్కిల్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో సమాచార హక్కు సాధన సమితి మేడ్చల్ జిల్లా కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ సమర్పించిన వినతి పత్రంలో కోరారు. అసలు షట్టర్లను స్వాధీన పరుచుకునే అవకాశం ఉన్నదా... లేదా... అని ఆయన ప్రశ్నించారు. గత సంవత్సరం క్రితం ప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణిలో ఫిర్యాదు చేయడంతో ఉన్నతాధికారులు స్పందిస్తూ పది కమర్షియల్ షట్టర్స్ జిహెచ్ఎంసికి చెందినవే అని గుర్తించారని అన్నారు. వీటిని స్వాధీన పరుచుకోమని జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు ఆదేశాలిచ్చినప్పటికీ జిహెచ్ఎంసి కాప్రా సర్కిల్ కార్యాలయ అధికారులు స్వాధీన పరుచుకునే విషయంలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. నేటి వరకు సంబంధిత కాప్రా సర్కిల్ అధికారులు స్పందించక పోవడానికి గల కారణాలు ఏమిటో తెలియ జేయాలని ఆయన కోరారు. ఇప్పటికే జిహెచ్ఎంసి సుమారు కోటి రూపాయల ఆదాయం కోల్పోయిన విషయం మరోసారి గుర్తు చేశారు. ఏది ఏమైనా జిహెచ్ఎంసికి చెందిన ఈ పది కమర్షియల్ షట్టర్లను స్వాధీన పరుచుకుని జిహెచ్ఎంసి నిబంధనల ప్రకారం వేలం నిర్వహించాలని కోరారు. గత 12 ఏళ్లుగా అద్దె రూపంలో కోల్పోయిన ఆదాయాన్ని రికవరీ చేసుకుని సర్కిల్ అభివృద్ధి కోసం కేటాయించాలని ఆయన కోరారు.

# ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలి

## - కేంద్ర మంత్రి నితిన్ గట్కారీని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే



**ఉప్పల్, మే 05, (తెలంగాణ దిశ)** :ఉప్పల్ ఎలివేటెడ్ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలనిఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కారీని కోరారు. ఈ మేరకు సోమవారం అంబర్ పేట ఫ్లైఓవర్ ప్రారంభోత్సవానికి హాజరైన కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో జాప్యం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. వెంటనే ఎలివేటెడ్ కారిడార్ పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. పనులు సత్వరం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. లేకుంటే పెద్దఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారని ఆయన తెలిపారు.

# మే 20వ తేదీ దేశ వ్యాప్తంగా సమ్మెను జయప్రదం చేయాలి



**కుత్బుల్లాపూర్, మే 05, (తెలంగాణ దిశ)** :ఈ నెల 20వ తేదీ దేశ వ్యాప్తంగా సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మహమ్మద్ సాబేర్ అలీకి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఎఐటీయూసీ మున్సిపల్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఏసురత్నం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూల, మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తున్నదన్నారు. కార్మికవర్గం సమరశీల పోరాటాల ద్వారా 100 సంవత్సరాలలో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను ముందుకు తెచ్చిందన్నారు. వీటికి వ్యతిరేకంగా గత ఐదేళ్లగా కార్మికవర్గం చేస్తున్న ఆందోళన, పోరాటాలతో లేబర్ కోడ్ల అమలు ఐదు సంవత్సరాలు ఆలస్యమైన, ఇప్పుడు వాటిని అమలు చేసి కార్మిక హక్కులను పూర్తిగా హరించే ప్రయత్నం చేస్తున్నారని గుర్తు చేశారు. కనుక కార్మిక, కర్షక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ మే 20వ తేదీన జరగబోయే సమ్మెను జయప్రదం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలబిందెల శ్రీనివాస్, ఎఐటీయూసీ మున్సిపల్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరినాథ్ రావు, తిరుపతి రావు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే టెట్ పరీక్షపై టి-సాట్ స్పెషల్ లైవ్

## నేటి నుంచి నిపుణ ఛానల్ లో ప్రత్యేక ప్రత్యక్ష ప్రసారం

### 50 రోజులు 200 ఎపిసోడ్స్ ప్రత్యేక ప్రసారాలు - సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి

T-SAT



**శేరిలింగంపల్లి, మే 05, (తెలంగాణ దిశ):**
తెలంగాణ ప్రభుత్వం జూన్ నెలలో నిర్వహించబోయే టెట్ (తెలంగాణ ఉపాధ్యాయ అర్హత పరీక్ష) పై టి-సాట్ ప్రత్యేక ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి ఆదివారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో తెలిపారు.

ఈనెల ఆరవ తేదీన ఉదయం 11గంటలకు టి-సాట్ నిపుణ ఛానల్ ప్రత్యేక లైవ్ కార్యక్రమంలో ప్రధాన సబ్జెక్స్ కు సంబంధించి నలుగురు ఎక్స్ పర్ట్స్ పాల్గొంటారని, పరీక్షలో ప్రధానంగా ఎదుర్కోబోయే సమస్యలు, సమయ పాలన, పరీక్ష రాసే విధానం తదితర జాగ్రత్తలు సబ్జెక్టుల వారిగా వివరిస్తారన్నారు. జూన్ 15వ తేది నుండి 30వ తేది వరకు 15 రోజుల పాటు తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే పరీక్షలపై అభ్యర్థులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించేందుకు లైవ్‌కార్యక్రమం ఏర్పాటు చేశామని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తమ సందేహాలకు సమాధానాల కోసం 040-23540326 / 726 టోల్ ఫ్రీ 1800 425 4039 నెంబర్లకు కాల్ చేయాలని సీఈవో వేణుగోపాల్ రెడ్డి సూచించారు.

**50 రోజులు 200 ఎపిసోడ్స్ ప్రత్యేక ప్రసారాలు**

తెలంగాణ ప్రభుత్వం జూన్ 15వ తేది నుండి 30వ తేది వరకు నిర్వహించబోయే ఉపాధ్యాయ అర్హత పరీక్ష రాసే అభ్యర్థులకు టి-సాట్ అరగంట నిడివిగల ప్రత్యేక పాఠ్యాంశాలను సుమారు 200 ఎపిసోడ్స్ సిద్ధం చేసి ప్రసారం చేస్తోందని సీఈవో బోదనపల్లి వేణుగోపాల్ రెడ్డి గుర్తు చేశారు. టి-సాట్ విద్య ఛానల్ ఉదయం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు, నిపుణ ఛానల్ సాయంత్రం ఐదు గంటల నుండి ఏడు గంటల వరకు ప్రసారాలు కొనసాగుతున్నాయన్నారు. టెట్ పరీక్ష రెండు పేపర్లకు సంబంధించి లాంగ్వేజెస్ తో పాటు పెడగాజీ, ఎన్విరాన్ మెంట్ సైన్స్, చైల్డ్ డెవెలప్ మెంట్ తదితర సబ్జెక్టులలో వీడియో పాఠ్యాంశాలను ప్రసారం చేస్తున్నామని, అభ్యర్థులు టి-సాట్ అందించే కంటెంట్ ను సద్వినియోగం చేసుకుని, డబ్బు, సమయాన్ని ఆదాచేసుకోవాలని సూచించారు.

టీజీపీఎస్సీ ఆధ్వర్యంలో గతంలో నిర్వహించిన పోటీ పరీక్షలకు టి-సాట్ కంటెంట్ ఎంతగానో ఉపయోగపడిందన్న విషయాన్ని స్వయంగా అభ్యర్థులే తెలియజేయడం పాఠ్యాంశాల నాణ్యతకు అద్దంపడుతోందని సీఈవో వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.

# నీటి సమస్యను పరిష్కరించాలి



**కుత్బుల్లాపూర్, మే 05, (తెలంగాణ దిశ)** :కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో గాజుల రామారం డివిజన్ లో చంద్రగిరి నగర్, పీపీ నగర్, అంబేద్కర్ నగర్, ఉమాదేవి నగర్ లలో వాటర్ సమస్యలపై ప్రజావాణిలో జి. ఎం అశోక్ కుమార్ కు బిజెపి నాయకులు, గాజుల రామారం కార్పొరేటర్ రావుల శేషగిరి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నవాబ్ భాయ్, సుంకరి చందు, ఎం వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, ఎం రమేష్, గుండె రావు, పటేల్, గురునాథ్, సాయిరాం తదితర నాయకులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలేవీ..?


ఆర్థిక మందగమనం, ద్రవ్యోల్బణం, రూపాయి పతనం ఇప్పుడు దేశాన్ని కుదిపేస్తున్నాయి. వీటి ప్రభావం ధరలపై పడుతోంది. తద్వారా సామాన్యుడు విలవిల్లాడుతున్నాడు. మరో పదిరోజుల్లో బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరోమారు సిద్దమవుతున్న వేళ..ఈ దిద్దుబాటు చర్యలు ఉంటాయా అన్నది అనుమానంగానే ఉంది. ఎవరిదారి వారిది అన్న చందంగా ప్రభుత్వం నడుస్తోంది. ధరలు అదుపులోకి రావడం లేదు. నిరుద్యోగం తీరడం లేదు. రూపాయి విలువను కాపాడే ప్రయత్నాలు జరగడం లేదు. కానీ బడ్జెట్‌లో దిగుమతి సుంకాలు పెంచే ప్రయత్నం చేస్తామని అంటున్నారు. ఇలా చేయడం వల్ల రూపాయి విలువ పెరుగుతుందనుకుంటే పొరపాటు. నేలవిడిచి సాము చేస్తున్న చందంగా కేంద్రం చర్యలు ఉంటున్నాయి. నిజానికి చైనాను చూసి మనం ఎంతో నేర్చుకోవాల్సి ఉంది. అధిక జనాభాను ఉపయోగిం చుకుని వస్తూత్పత్తిన పెంచుకుని ప్రపంచ మార్కెట్ పెంచుకునే ప్రయత్నాలు చేయడం లేదు. అలాగే గత పదేళ్లుగా మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ఏనాడూ రూపాయిని నిలబెట్టే ప్రయత్నాలు చేయలేదు. అందుకే డాలర్ ముందు రూపాయి తేలిపోతోంది. రోజురోజుకూ విలువ కోల్పోతూ తన రికార్డును తానే బద్దలుకొడుతోంది. ఇటీవల రూపాయి విలువ డాలర్‌తో పోలిస్తే..రూ. 87కు చేరువలో ఉంది. సమీపకాలంలో రూపాయి విలువ మరింత పతనం కావచ్చునని ఆర్థికవేత్తలు అంచనావేస్తున్నారు. అయినా ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ మాత్రం కొత్తంగా ఏయే పన్నులు వేయవచ్చో..వేటిని జిఎస్టీ కిందకు తీసుకుని రావవచ్చో అన్న ఆలోచనలో ఉన్నట్లుగా ఉంది. 2014లో ఎన్నికల ప్రచారంలో నరేంద్ర మోదీ రూపాయి పతనం గురించి చేసిన వ్యాఖ్యలు అందరూ గుర్తుకు తెచ్చుకోవాల్సిన తరుణమిది. దేశ రక్షణ గురించి గానీ,రూపాయి పతనం గురించి గానీ మన్మోహన్‌సింగ్ ప్రభుత్వానికి పట్టింపు లేదని మోదీ అప్పట్లో ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఆయనతో పాటు, ఆయన ప్రధాని కావాలని కోరుకున్న ప్రముఖులంతా రూపాయి పతనం మీద చేసిన వ్యాఖ్యలు అప్పుడే మరచిపోలేం.ఎందుకంటే రూపాయి పతనం అప్పటి కన్నా వేగంగా పతనం అవుతోంది. అప్పట్లో రూపాయి గురించి గుండెలుబాదుకున్న వారంతా ఇప్పుడు ఎందుకో నోరువిప్పడం లేదు. ఇప్పుడు రూపాయి పతనం ఎంతగా పడిపోతున్నా ఎందుకనో మన మైనముని మోడీ మాత్రం నోరు విప్పడం లేదు. మన్మోహన్ సింగ్‌ను మౌనముని అంటూ దెప్పి పొడిచిన మోడీ ఇప్పుడు తాన అతిపెద్ద మౌనమునిగా మారారు. రూపాయి విలువ దారుణంగా పడిపోవడంతో ఆర్థిక నిపుణుల్లో ఆందోళన నెలకొంది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా దిద్దుబాటు చర్యలేవీ ఫలితాలు ఇవ్వడం లేదు. సెప్టెంబర్ నెల నుండి రూపాయి పతనం స్పష్టంగానే కనిపిస్తోంది. సెప్టెంబర్ 12న డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.83.98కి పడిపోయింది. అప్పట్లో అదో రికార్డు. ఆ స్థాయికి రూపాయి విలువ పడి పోవడం అదే మొదటిసారి కావడంతో కలకలం రేగింది. మార్కెట్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. మోదీ ప్రభుత్వానికి ఈ విషయమే పట్టని.. ఫలితంగా పతనంలో రూపాయి కొత్త రికార్డులు సృష్టించడం ప్రారంభమైంది. రూపాయి విలువ తగ్గిపోతోంది కాబట్టి మన జేబులో డబ్బు ఎక్కువగా ఖర్చు చెయ్యాల్సి వస్తోంది. అందువల్ల దిగుమతులపై సుంకాలు విధిస్తే సరిపోతుందన్న భావనలో మోడీ ప్రభుత్వం ఉంది. ఇదొక్కటే సరిపోదు. మనదేశ ఎగుమతులు పెరగాలి. మన మార్కెట్ పెరగాలి. మన వస్తువులు ప్రపంచాన్ని తాకాలి. అప్పుడే రూపాయికి బలం చేకూరుతుంది. మేకిన్ ఇండియా నినాదంగా మారడంతో వస్తూత్పత్తి పడిపోయింది. కార్మికులు పనులు లేకుండా పస్తులు ఉంటున్నారు. అందుకే గత పదేళ్ళలో డాలర్‌తో రూపాయి మారకపు విలువ 25 శాతం పతనమైంది. అప్పట్లో నెలకు రూ.10వేలు సంపాదించేవారు.. సంసరాన్ని ఈడ్చుకుని వచ్చేవారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల్లో నెలకు దాదాపు రూ.50వేల దాకా సంపాదించాలి. ఆ స్థాయిలో సామాన్యుల వేతనాలు పెరుగుతున్నాయా అంటే లేదు. కాబట్టి రూపాయి పతనం వల్ల నష్టపోతున్నది పేదలు, మధ్య తరగతివారు, సామాన్యులే. పదేళ్ల కిందట ఒక డాలర్ కోసం మనం 63 రూపాయలు చెల్లించాల్సి వచ్చేది. మరి ఇప్పుడు 87 రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. ఇదివరకు కూరగాయలు కొంటే 100 రూపాయలకి సంచినిండేది, ఇప్పుడు 500 రూపాయలు పెట్టినా నిండట్లేదు. ఒక్క కూరగాయలే కాదు, ఇంట్లో వాడే ప్రతీ నిత్యావసరం ధరా పెరుగుతూనే ఉంటుంది. ఇప్పుడు నిత్యావసర వస్తువుల ధరలు కూడా దారుణంగా పెరిగాయి. పప్పుల ధరలు 250కి కిలోగా ఉన్నాయి. ధరలు మరింత పెరగడం ఖాయం. రూపాయి పతనం వల్ల పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు బాగా పెరుగుతాయి. మనం విదేశాల నుంచి చమురును ఎక్కువగా కొంటున్నాం, భారీగా చెల్లింపులు జరుపు తున్నాం కనుక విలువ ప్రభావం ఇక్కడ అధికంగా ఉంటుంది. కోడిగుడ్డు ఒక రూపాయి నుంచి గత సంవత్సరం 5 రూపాయలు అయ్యింది. ఈ సంవత్సరం 7 రూపాయలు అయ్యింది. కోళ్ల దాణా, కరెంటు ఖర్చు, కూలీ వేతనాలు, నిర్వహణ ఖర్చులు, రవాణా ఖర్చులు ఇలా అన్నీ పెరుగుతూ గుడ్డు ధర కూడా పెరిగింది. ఇలా ఒకదానిపై ఒకటి ఆధారపడుతూ ధరలు పెరుగుతూనే ఉన్నాయి. ఇప్పటికైనా బలమైన అడుగులు పడకపోతే, భారతదేశం మరింతగా నష్టపోవడం ఖాయం. మన ఎగుమతులను, ఉత్పాదకత సామర్థ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉన్నది. ఉద్యోగ కల్పన, మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలి. దీంతో ఉత్పత్తి పెరిగి ఎగుమతుల ద్వారా విదేశీ మారక ద్రవ్యం ఆర్జించి రూపాయి స్థిరీకరణ చేయవచ్చు. దేశీయంగా ఎలక్ట్రానిక్స్ సంస్థలు నెలకొల్పి, ఉన్నవాటి సామర్థ్యాన్ని ఉత్పత్తిని పెంచి దేశీయ ఉత్పత్తిని ప్రోత్సహించాలి. దిగుమతుల్లో ప్రముఖపాత్ర వహిస్తున్న ఇంధన అవసరాల కోసం దేశీయ సంస్థల్ని పురికొల్పి, ఎక్కువ ఉత్పత్తిని సాధించాలి. ప్రత్యామ్నాయ ఇంధన వనరుల ఉత్పాదకతను పెంచడం ద్వారా స్వయం సమృద్ధి సాధించాలి. మనకు సహజవనరులతో పాటు, మానవ వనరులు విశేషంగా ఉన్నాయి. వాటిని ఉపయోగించుకుని వస్తూత్పత్తిని పెంచుకుంటే తప్ప ముందుకు సాగలేం. ఇలాగే మీనమేషాలు లెక్కిస్తూ జిఎస్టీ పెంచడం ద్వారా ఆదాయాన్ని పెంచుకోవాలని చూస్తే సామాన్యుల బతుకులు ఛిద్రం కాగలవని గుర్తించాలి.

# డాక్టర్ ఏఎస్ రావునగర్ సొసైటీలో అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రుకు ఫిర్యాదు




**ఏఎస్ రావునగర్, మే 05, (తెలంగాణ దిశ) :** డాక్టర్ ఏఎస్ రావునగర్ సొసైటీలో అవినీతికి పాల్పడిన మాజీ సొసైటీ సభ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రస్తుత సొసైటీ సభ్యులు సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రుకు ఫిర్యాదు చేశారు. దేశం గర్వించదగిన ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ ఏఎస్ రావు పేరున ఏర్పాటు చేసుకున్న కాలనీ హౌసింగ్ సొసైటీలో గతంలో ఎప్పుడూ జరగని భారీ అవినీతికి పాల్పడిన మాజీ సభ్యులు కె. క్రిష్ణమూర్తి, ఎం. రామమూర్తి, ఎల్. రాజేశ్వరరావులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ముఠా సభ్యులు అవసరం ఉన్నా, లేకున్నా అనేక ప్రాజెక్టులు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా కాలనీలోని డాక్టర్ హెూమి జె బాబా కమ్యూనిటీ హాల్ కు సోలార్ సిస్టమ్, ఫ్రంట్ ఎలివేషన్, మినీ వాటర్ సంప్, వాటర్ ఫౌంటేన్, టాయిలెట్స్ నిర్మించారని తెలిపారు. ఈ నిర్మాణాలతో పాటు కమ్యూనిటీ హాలుకు చెందిన టెంట్ హౌజ్ ఐటమ్స్, ఎలక్ట్రికల్, ఇతర కాంట్రాక్టర్ల ద్వారా సుమారు రూ. 50 లక్షల రూపాయల వరకు సొసైటీ సభ్యుల సొమ్ము దోచుకున్నారని ఫిర్యాదు చేశారు. కాలనీలోని డాక్టర్ హెూమి జె బాబా కమ్యూనిటీ హాలుకు సోలార్ సిస్టమ్ ఏర్పాటు చేశారని, ఈ ప్రాజెక్టుకు టెండర్లు పిలవలేదన్నారు. ఎం/ఎస్. గ్రీన్లెక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనే ఒకే ఒక కాంట్రాక్టర్ ను పిలిచి 50 కెడబ్ల్యూ కు వర్క్ ఆర్డర్ ఇచ్చారని, కానీ 45 కెడబ్ల్యూ మాత్రమే ఏర్పాటు చేశారని వారు వివరించారు. దీనికి గాను జిఎస్ టి తో



**Prajavani Acknowledgement Receipt**

| | |
|---|---|
| Name | :ECIL Employees Co-Op |
| Mobile No. | : 9492030853 |
| Address | :Dr. A.S Rao Nagar ECIL Post,Malkajgiri,ECIL |
| Village | :MALKAJGIRI M |
| Mandal | :MALKAJGIRI |
| Grievance Subject | :Requests |

Your Grievance is Registered vide Registration no.MDCOO/E/2025/00018 On05-05-2025Please keep the registration number for all future correspondence. Your Grievance is sent to District Co-Operative Office

https://cpgrams.ts.nic.in/citizen/grievance.php?TabID=L 1/2

కలిపి రూ. 28.40 లక్షలు చెల్లించారని, మార్కెట్ రేటు ప్రకారం 1 కెడబ్ల్యూ కు రూ. 37 వేలు మాత్రమేనని, దీని ప్రకారం 45 కెడబ్ల్యూ 45 %ఇ 37,000 =% రూ. 16,65,000, జిఎస్ టి 14 శాతంతో 2.33 లక్షలు మాత్రమేనని, ఇది మొత్తం రూ. 18.98 లక్షలు మాత్రమేనని అన్నారు. ఈ ఒక్క ప్రాజెక్ట్ లోనే రూ. 10 లక్షల వరకు తేడా ఉందని, దీని ప్రకారం వీరు చేసిన మొత్తం ప్రాజెక్ట్ లలో ఎంత అవినీతికి పాల్పడ్డారో తెలుస్తుందన్నారు. ఎం/ ఎస్. ఇంటీరియర్-8



అనే కాంట్రాక్టరుతో నాలుగు పనులకు గాను రూ.66 లక్షల రూపాయల విలువ గల వర్క్ ఆర్డర్లు ఇచ్చారని, ఒక్క రూపాయి కూడా జిఎస్ టి చెల్లించలేదన్నారు. మెజారిటీ పేరుతో విచ్చలవిడిగా అవినీతికి పాల్పడుతున్న సంఘటనలను చూడలేక కె. సోమయాచారి కార్యదర్శి పదవికి రాజీనామా చేసిన తరువాత కేవలం 20 నెలల వ్యవధిలో (ఆగస్టు 2022 నుండి ఫిబ్రవరి 2024 వరకు) అవినీతికి పాల్పడ్డారని వివరించారు. ఈ ముఠాపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. 2024 ఫిబ్రవరి 29న జరిగిన ఎన్నకలలో ఈ అవినీతి పరులను చిత్తుగా ఓడించి మమ్ముల్ని అత్యధిక మెజారిటీతో గెలిపించారని తెలిపారు.

అప్పటి నుంచి తాము అవినీతికి తావు లేకుండా కాలనీ వాసులకు అవసరమైన పనులను (ప్రాజెక్టులను) పూర్తి చేస్తున్నామన్నారు. ఓడిపోయిన దోపిడి ముఠా వారు, వారి అనుచరులు తాము చేస్తున్న అభివృద్ధి పనులకు అడ్డంకులు సృష్టిస్తున్నారని వివరించారు. వారు ఎన్ని అడ్డంకులు సృష్టించినా అవినీతికి తావు లేకుండా నిజాయితీతో కాలనీ అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. సొసైటీ మాజీ సభ్యులు కె. క్రిష్ణమూర్తి, ఎం. రామమూర్తి, ఎల్. రాజేశ్వర రావుతో పాటు వారి అనుచరులను చట్ట ప్రకారం శిక్షించాలని ఏఎస్ రావునగర్ మేనేజింగ్ కమిటీ కోరింది.

# మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

## అనంతారంలో మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ - బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి



**భువనగిరి,మే 05, (తెలంగాణ దిశ):** భువనగిరి మండలం అనంతా రం గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు క్యామ మల్లేష్ తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని మహనీయుల విగ్రహాలను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశ రాజ్యాంగ నిర్మాతగా, ఆర్థిక వేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా భారతీయుల గుండెలలో ఎప్పటికీ నిలిచిపోతారని అన్నారు. మహనీయులు



డాక్టర్ భీమ్ రామ్ అంబేద్కర్ అంటరానిత నాన్ని వ్యతిరేకిస్తూ దళితులు మహిళలు కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధులని ఆయన కొనియాడారు. దేశంలో అన్ని మతాలు, దళితులు, గిరిజన వెనుకబడిన కులాల తదితర వర్గాలకు సమ న్యాయం జరిగేలా వారి హక్కులకు భంగం వాటిల్లకుండ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారని అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ సైతం స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త, రాజకీయవేత్తగా బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చారని అన్నారు. అతను బాబూజీగా ప్రసిద్ధుడైన బాబు జగ్జీవన్ రామ్ భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించారని అన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.1937లో బీహార్ శాసనసభకు ఎన్నికై ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అక్కడ.. ఆమె మాయమైపోతోంది?



మౌఢ్యం నిండిన మనుషులతో నిండిపోయిన సమాజంలో భిన్న జాతులు మనుగడ సాగించలేవు.నిత్యం ఆధిక్య జాతి, నిమ్న జాతిని అణిచివేయాలని, నాశనం చేయాలని తలపోస్తూ ఉంటుంది. ప్రస్తు తం తాలిబన్ల రాజ్యంలో అదే జరుగుతోంది. అక్కడ మహిళలకు నిలువ నీడ లేదు. రానురాను వారి ఉనికి ప్రశ్నార్థకమైపోతోంది.

ఈ సమాజం విభిన్న జాతులు, మతాల సమ్మేళనం. అందులో స్త్రీ, పురుషులు సమాన హక్కులతో ఎదగాలి. గౌరవింపబడాలి. కానీ మతం పేరుతో మూరత్వం పెరిగిపోయిన ఛాందస వాదులు స్త్రీలను సమాన జాతిగా పరిగణించరు. ఆచారం పేరుతో ఆమెపై ఆంక్షలు విధిస్తారు. విద్య, ఉపాధి నుండి ఆమెని దూరం చేస్తారు. ఈ పోకడలు సమాజంలో ఎంతటి విషమ పరిస్థితులు తీసుకొస్తున్నాయో ఆఫ్ఘన్ దేశాన్ని చూస్తే అర్థమౌతుంది. తాలిబన్లు హస్తగతమైన ఆఫ్ఘన్‌లో ఇప్పుడు మహిళలు చదువుకునే హక్కు లేదు. ఉద్యోగం చేసుకునే అర్హత లేదు. మహిళలపై తాలిబన్లు గంపగుత్తుగా విధిస్తున్న నియమ నిబంధనల్లో తాజాగా వైద్య సిబ్బంది విధుల నుండి ఆమెని దూరం చేసారు.

**ఇక ఆమె ఆస్పత్రికి వెళ్లలేదు..:** 25 ఏళ్ల సారా ఇద్దరు బిడ్డల తల్లి. ఆఫ్ఘన్ మారుమూల జిల్లా బమ్యాన్‌లో ఉంటోంది. తను రక్తహీనతతో బాధపడుతోంది. చికిత్స కోసం తరచూ స్థానిక స్వచ్ఛంద సంస్థ నిర్వహించే కమ్యూనిటి హెల్త్ సెంటర్‌కి వెళుతుంది. అక్కడ మిడ్‌వైఫ్ నజీబా ఆమెని సంరక్షిస్తుంది. అవసరమైన వైద్యం అందిస్తుంది. ఈ సేవకు గాను సంస్థ నుండి నజీబాకి ఆదాయం లభిస్తుంది. ఆ సొమ్మే ఆమె కుటుంబానికి ప్రధాన ఆదాయ వనరు. కానీ ఇప్పుడు తాజాగా తాలిబన్లు విధించిన ఆంక్షలతో నజీబా విధులకు హాజరు కాలేదు. మరోపక్క అక్కడ మహిళా వైద్యురాలు లేనందున సారా చికిత్సకు రాదు. ఈ నిబంధన ఇద్దరు మహిళల ఆరోగ్యం, ఆదాయంపై పెద్ద ప్రభావాన్ని తీసుకొచ్చింది. ఇలాంటి మహిళలు తాలిబన్లో ఇప్పుడు ఎక్కడ చూసినా కనిపిస్తారు.

**భవిష్యత్తు లేక..:** తాజా ఆంక్ష ప్రకారం 'వైద్య విద్య అభ్యసిస్తున్న మహిళలు, జాతీయ, అంతర్జాతీయ సంస్థల్లో మిడ్‌వైఫ్ కోర్సులు అభ్యసిస్తున్న మహిళలను ఇకనుండి శిక్షణ తీసుకోకూడదని తాలిబన్లు హుకుం జారీచేశారు. ఈ ఆంక్ష జారీ చేశారని తెలియ గానే అఫ్రీన్ కాళ్ల కింద భూమి కంపించినట్లు వణికి పోయింది. గతేడాది డిసెంబరులోనే ఆమె మిడ్‌వైఫ్ కోర్సును పూర్తి చేసింది. ఉపాధి కోసం ఎదురు చూస్తోంది. 'నేను ఉద్యోగం చేసి కుటుంబా నికి సాయంగా ఉండాలని అనుకున్నాను. ఇప్పుడు నా పరిస్థితి తలకిందులైంది. ఏం చేయాలో అర్థం కావడం లేదు. తాలిబన్లు వచ్చిన దగ్గర నుండి మహిళలు తమ హక్కుల నుండి దూరమౌ తూనే ఉన్నారు' అని ఆమె వాపోతోంది.

**ఆ నొప్పి నుండి ఎలా బయటపడాలి..:** 'ఉన్నత విద్య, వైద్య విద్య నుండి మహిళలను దూరం పెడితే మేం ఎలా జీవించాలి ఎలా బతకాలి ఆరోగ్యం, ప్రసూతి సేవల నుండి దూరమైతే భవిష్యత్తులో మా పరిస్థితి ఏంటి ఆఫ్ఘన్‌లో పుట్టబోయే బిడ్డలను ఎవరు రక్షిస్తారు ప్రసవ వేదన నుండి మమ్మల్ని మేం ఎలా కాపాడుకోవాలి ఇక నుండి మాకు బతికే హక్కు లేదా ' అని నీళ్లు నిండిన కళ్లతో అఫ్రీన్ ప్రశ్నిస్తోంది.

# పూర్తయినా నిరుపయోగం.. నిర్వహణలో నిర్లక్ష్యం!



**వరంగల్,తెలంగాణ దిశ:** అభివృద్ధి పనులు ప్రారంభించడం.. ఆ తర్వాత వదిలేయడం బల్దియా అధికారులకు అలవాటైపోయింది. స్మార్ట్‌సిటీ పథకం ద్వారా చేపట్టిన కోట్లాది రూపాయల ప్రాజెక్టులు, ప్రగతి పనులు అందుబాటులోకి తేవడంలో అధికారులు విఫలమవుతున్నారు. కీలకమైన అభివృద్ధి పనులు అసంపూర్తిగా మిగిలాయి. గతేడాది వరంగల్ పోతననగర్‌లో ప్రారంభించిన ఆధునిక దోబీఘాట్, ఆధునిక చెత్త రవాణా కేంద్రం నిరుపయోగంగా ఉంటున్నాయి. పురపాలక శాఖ సంచాలకులు వీపీ గౌతమ్ పర్యటనతోనైనా.. నగరంలోని ప్రగతి పనుల్లో మార్పు రావాల్సిన అవసరం ఉంది. వరంగల్ పోతననగర్‌లో స్మార్ట్‌సిటీ ద్వారా సుమారు రూ.3.78 కోట్లతో ఆధునిక దోబీఘాట్ ఏర్పాటు చేశారు. గతేడాది 2023 అక్టోబరులో అప్పటి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ దానిని ప్రారంభించారు. గ్రేటర్ వరంగల్, బీసీ సంక్షేమ శాఖల మధ్య సమన్వయలోపంతో ఆధునిక దోబీఘాట్‌లోని యంత్రాలు తుప్పు పడుతున్నాయి.పోతననగర్‌లో స్మార్ట్‌సిటీ పథకం కింద రూ.3 కోట్లతో ఆధునిక చెత్త రవాణా కేంద్రం గతేడాది అక్టోబరులో ప్రారంభించారు. ఏడాదిన్నర అవుతున్నా.. ఇంత వరకు అందుబాటులోకి రాలేదు. బాలసముద్రం కేంద్రంలో ఇదే విధమైన పరిస్థితి నెలకొంది. ఇతర పనులు ఇంటిగ్రేటేడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్(ఐసీసీసీ) పనులు ఏడాదిన్నర నుంచి కొనసాగుతున్నాయి. సీసీ కెమెరాలు, వైఫై కేంద్రాలు, ఇతర పనులు తుది దశలో ఉన్నాయి. బల్దియా ప్రధాన కార్యాలయంలో ఐసీసీసీ కేంద్రం ప్రారంభానికి సిద్ధంగా ఉంది. చింతగట్టులో వీధి కుక్కల శస్త్ర చికిత్సల కోసం అదనంగా యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్(ఏబీసీ) ఏర్పాటు చేస్తున్నారు. పనులు నత్తనడకన సాగుతున్నాయి. గ్రేటర్ వరంగల్‌లో జరుగుతున్న ముఖ్యోమైన అభివృద్ధి పనులు, చింతగట్టులో ఏబీసీ కేంద్రం, బల్దియా ప్రధాన కార్యాలయంలో ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్(ఐసీసీసీ), రాంపూర్ డంపింగ్‌యార్డులో బయోమైనింగ్ పనులను పరిశీలించడానికి తెలంగాణ రాష్ట్ర పురపాలక వీపీ. గౌతమ్ వరంగల్ నగరానికి రానున్నారు

# సన్న'గిల్లుతున్న ఆశలు



**సోన్,తెలంగాణ దిశ:** ఈ యేడాది వర్షాలు సమృద్ధిగా కురవడం, సన్న రకాలకు రూ.500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో రైతులు సన్నరకాల వైపు మొగ్గు చూపారు. జిల్లాలో దాదాపు 70,500 ఎకరాలు సాగు చేశారు. వాతావరణం అనుకూలించడంతో మొన్నటి వరకు వరి పైరు పచ్చగా, ఏపుగా వస్తుండడంతో దిగుబడులు బాగానే వస్తాయని రైతులు భావించారు. ఈ తరుణంలో 20 రోజులుగా వాతావరణంలో మార్పులు రావడంతో సన్నరకం వరి పైరుకు ఎండకు తెగులు, దోమపోటు వస్తుండడంతో ఏమి చేద్దామన్న ఆలోచనలో పడ్డాడు. మొన్నటివరకు మంచి దిగుబడులు వస్తాయనుకుంటున్న తరుణంలో ఈ తెగులు పొట్ట దశలో సోకుతుండడం తో ఏమి చేద్దామన్న ఆలోచనలో పడ్డాడు. మొన్నటి వరకుబాగా ఉన్న పంట ఒక్కసారిగా ఎండు తెగులు సోకవడంతో డ్రోన్‌లతో మందును పిచికారీ చేస్తున్నారు. అయినప్పటికీ దిగుబడి తగ్గుతుందని, పెట్టిన పెట్టుబడి కూడా వచ్చే అవకాశం లేదని రైతులు ఆందోళన చెందుతున్నారు. నత్రజని ఎరువులను తక్కువ వాడినప్పటికీ ఎండు, అగ్గి తెగులు, దోమపోటు ఎలా సోకాయోనని దిగులు చెందుతున్నారు. ఏ మందును పిచికారీ చేస్తే తగ్గుముఖం పడుతుందోనని తెలుసుకోవడానికి దుకాణాదారులు, వ్యవసాయశాఖ అధికారుల వద్దకు రైతులు వెళ్తున్నారు. ప్రస్తుతం ఎకరానికి కనీసం రూ.25 వేలు పెట్టుబడి పెట్టగా ఎలా వస్తాయోనని ఆందోళన చెందుతున్నారు. ధర మంచిగా ఉంటదని మొత్తం పదెకరాల్లో సన్న రకంవరి వేశా. మొన్నటి వరకు వరి పైరు బాగా ఉండడంతో దిగుబడి బాగా వస్తుందన్న నమ్మకం ఉండే. ఇప్పుడు వరి రోజురోజుకు ఎండు తెలుగు సోకవడంతో రెండు సార్లు డ్రోన్‌తో మందును పిచికారీ చేశా. పెట్టిన పెట్టుబడి వస్తాదో లేదోనన్న నమ్మకం లేదు. తెగులు గమనించి పిచికారీ చేసుకోవాలి.. రైతులు పంటకు తెగులును గమనించి మందును పిచికారీ చేసుకోవాలి. ఎండు తెగులు నివారణకు ఎకరాకు కాపర్ ఆక్సిక్లోరైడ్ 500 గ్రాములు, ప్లాంటామైసిన్ 100 గ్రాములు కలిపి పిచికారీ చేయాలి. అగ్గి తెగులు ట్రైక్లోజోల్ 120 గ్రాము ఎకరానికి పిచికారీ చేయాలి. దీంతోపాటు దోమపోటుకి పైమెట్రోజైన్(50 శాతం డబ్ల్యూజి) 120 గ్రాములు ఒక ఎకరానికి పిచికారీ చేసుకోవాలి.

# కరెంట్ కోతలపై ఆగ్రహం



**కౌటాల,తెలంగాణ దిశ:** కరెంట్ కోతలపై మిర్చి రైతులు కన్నెర్ర చేస్తూ ఆందోళన బాట పట్టారు. కౌటాల మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ఎదుట గుండాయి సబ్‌స్టేషన్ పరిధిలోని తాటిపల్లి, గుండాయిపేట్, గుడ్లబోరి, మొగఢ్‌దగఢ్ గ్రామాలకు చెందిన దాదాపు 200 మంది రైతులు ధర్నా దిగారు. ఆపై మార్కెట్ ఏరియాలోని ప్రధాన రహదారిపైకి చేరుకొని మూడు గంటల పాటు రాస్తారోకో చేశారు. వ్యవసాయానికి 24 గంటల పాటు విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ సర్కారు, విద్యుత్‌శాఖకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రతి రోజూ కరెంట్ కోతలు విధించడం వల్ల మిర్చి తోటలు ఎండిపోతున్నాయని, లో ఓల్టేజీ సమస్యతో మోటర్లు కాలిపోతున్నాయంటూ మండిపడ్డారు. గుండాయిపేట 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో బూస్టర్ చెడిపోయి ఏడాది కావస్తున్నా మరమ్మతులు చేయడం లేదని, అప్పులు చేసి పంటలు వేశామని, అధికారుల నిర్లక్ష్యంతో నష్టపోయే పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లకు సరఫరా చేసే కరెంటు సమస్య కూడా తీవ్రంగా ఉందని, దోమల బెడద ఎక్కువై అనేక మంది జ్వరాల బారిన పడుతున్నారన్నారు. ధర్నాతో సిర్పూర్–బెజ్జూర్ వైపు దాదాపు కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు అక్కడికి చేరుకొని రైతులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినా వారు వినిపించుకోలేదు. విద్యుత్ అధికారుల నుంచి లిఖిత పూర్వకంగా హామీ పత్రం రాసిస్తేనే ధర్నా విరమిస్తామని స్పష్టం చేశారు. చివరకు ఏఈ రవీందర్ అందుబాటులో లేకపోవడంతో మంగళవారం సమస్య పరిష్కరిస్తామని ఆయన వాట్సప్ ద్వారా మెస్సేజ్ పంపడంతో రైతులు ధర్నా విరమించారు. మండల కేంద్రంలోని మార్కెట్‌కు వచ్చిన విర్దండి, తుమ్మిహట్టి, పార్డీ, బాలెపల్లి తదితర గ్రామాల రైతులతో పాటు మాజీ ప్రజా ప్రతినిధులు ధర్నాకు మద్దతు పలికారు.

# 'చెక్‌డ్యాం'లకు రాజకీయ గ్రహణం



**నిర్మల్,తెలంగాణ దిశ:** గోదావరి, దాని ఉపనదుల నీరు వృథా కాకుండా అప్పటి కేసీఆర్ సర్కారు నీటిని ఒడిసి పట్టేందుకు చెక్‌డ్యాంల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. వాగులు, వంకల ద్వారా సముద్రం పాలవుతున్న నీటిని అడ్డుకట్ట వేయడానికి ఎక్కడికక్కడ చెక్‌డ్యాంలను నిర్మించ సంకల్పించింది. ఫలితంగా భూగర్భ జలాలు పెరగడంతోపాటు సాగు, తాగునీటి అవసరాలకు ఇబ్బంది లేకుం డా పోయాయి. నిర్మల్ జిల్లాలోని ప్రధాన వాగులపై మొదటి విడుతలో 21 చెక్‌డ్యాంలను నిర్మించిన బీఆర్ఎస్ ప్రభుత్వం.. రెండో విడుతలో మరిన్ని నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగానే నిర్మల్, ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాల పరిధిలో దాదాపు రూ.100 కోట్లతో 19 చెక్‌డ్యాంలను నిర్మించేందుకు ప్రణాళికలు రూపొం దించింది. అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి కూడా పంపింది. మూడు నియోజకవర్గాల్లోని 5,610 ఎకరాలకు సాగు నీరందించే లక్ష్యంతో ఈ చెక్‌డ్యాంలను ప్రతిపాదించారు. దీనికి స్పందించిన అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.114 కోట్లకు పరిపాలన పరమైన ఆమోదాన్ని తెలుపుతూ నిధులను కూడా మంజూరు చేసింది. ఆయా పనులకు టెండర్ ప్రక్రియ పూర్తి చేసి కాంట్రాక్టర్లకు పనులను అప్పగించడమే కాకుండా, పనులకు శంకుస్థాపన కూడా చేశారు.పనులు మొదలవుతాయని భావిస్తున్న తరుణంలోనే ఎన్నికలు రావడం.. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో పరిస్థితులు తలకిందులయ్యాయి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికా రంలోకి వచ్చిన వెంటనే బీఆర్ఎస్ హయాంలో మంజూరైన అభివృద్ధి పను లను నిలిపివేయాలని అధికారులను ఆదేశించింది. ఇందులో భాగం గానే 19 చెక్‌డ్యాంల పనులను చేపట్టవద్దని, మంజూరైన నిధులను వెనక్కి తీసుకుంటున్నట్లు ప్రకటించింది. దీంతోపాటు అప్పటికే పూర్తయిన టెండర్లను కూడా రద్దు చేయాలని నిర్ణయించింది. అయితే బీఆర్ఎస్ హయాంలో అధికారులు రూపొందించిన అంచనాల కన్నా తక్కువ ధరలతో టెండర్లు దాఖలు కావడం, అలాగే టెండర్లు వేసిన ఏజెన్సీలకు నిర్మాణ రంగంలో మంచి అనుభవం ఉన్న కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ఈ చెక్‌డ్యాం ల నిర్మాణ పనులను పాత ఏజెన్సీలతోనే చేపట్టేందుకు నిర్ణయించింది. దీనికి అనుగుణంగానే నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆయా నియోజకవర్గాల ముఖ్య నాయకుల ఒత్తిళ్ల కారణంగానే పనులను చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదు. ఒకవేళ పనులు చేపట్టినా.. రాజకీయ ఒత్తిళ్ల కారణంగా తమకు బిల్లులు వస్తాయో లేదోనన్న సందేహంలో కాంట్రాక్టర్లు ఉన్నారు. రాజకీయ కారణాల వల్లనే దాదాపు రూ.100 కోట్ల పనులు మొదలు కావడం లేదు. ఈ నేపథ్యంలో పనుల ప్రారంభానికి రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని జిల్లావాసులు కోరుతున్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి చర్యలు : కలెక్టర్



**నస్పూర్,తెలంగాణ దిశ:** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. కలెక్టర్ సమావేశ మందిరంలో సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్‌మెంట్ నేషనల్ లెవల్ మానిటర్స్ సభ్యులు బాల మురళి, సునీల్, డీఆర్డీవో కిషన్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తంనాయక్‌తో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. 250 మంది జనాభా కంటే అధికంగా ఉన్న గ్రామాల నుంచి మండల కేంద్రానికి అనుసంధానమయ్యే బీటీ రోడ్లు, మరమ్మతు వివరాలతో నిబంధనలకు లోబడి నివేదిక అందించాలని ఆదేశించారు. పింఛన్, భూగర్భ జల, వంతెనలు, సెగ్రిగేషన్ షెడ్లతో పాటు, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఇతర ప్రజా ప్రయోజనకర పనులను వేగవంతం చేయాలని సూచించారు. సెంటర్ ఫర్ రూరల్ మేనేజ్‌మెంట్ నేషనల్ లెవల్ మానిటర్స్ సభ్యులు 15 నుంచి 19వ తేదీ వరకు జిల్లాలోని 4 మండలాల్లో ఎంపిక చేసిన 10 గ్రామపంచాయతీల్లో పర్యటిస్తారని తెలిపారు. గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలిస్తారని, వాటి వివరాలను తెలుసుకుంటారని పేర్కొన్నారు. మానిటర్స్ సభ్యులు గ్రామాల్లో పర్యటించే సమాచారాన్ని ఆయా గ్రామాల్లో కొనసాగుతున్న పనుల పురోగతి వివరాలను ఫొటోగ్రాఫ్‌తో కలిసి కేంద్రానికి సమర్పించడం జరుగుతుందన్నారు. తాజా మాజీ సర్పంచుల కాలంలో పని చేసిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు సపాట్ శంకర్ కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ కుమార్ దీపక్‌కు కాసిపేట మండలం సోమగూడెం(కే) తాజా మాజీ సర్పంచ్, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు సపాట్ శంకర్ వినతిపత్రం అందించారు. 311 జీపీల్లో గతంలో చేసిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కోరారు. పీసా గ్రామ సభల ద్వారానే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఆదివాసీ సేన కాసిపేట మండలాధ్యక్షుడు మడావి వెంకటేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పెంద్రం శంకర్ కోరారు. ఈ మేరకు ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. అలాగే కాసిపేట ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీవో సప్దర్ అలీకి వినతి పత్రం అందించారు. 5వ షెడ్యూల్ ప్రాంత పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు విషయంలో పీసా చట్టం నిబంధనలు పాటించకుండా జారీ చేసిన జీవో 33ను ఏజెన్సీ ప్రాంతంలో నిలిపివేయాలని, నిబంధనల ప్రకారం లబ్ధిదారుల ఎంపిక పీసా గ్రామ సభల ద్వారా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రజావాణి ' దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



**భువనగిరి,తెలంగాణ దిశ:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగా పరి ష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోనిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి 18 అర్జీలను స్వీకరించారు. రామన్నపేట మండల కేంద్రంలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతూ మాజీ ఎంపీటీసీ వనం అశ్వినీచంద్రశేఖర్, పర్యావరణ పరిరక్షణ సమితి సభ్యులు కలెక్టర్‌కు వినతి ప త్రం అందజేశారు. పూర్తి జనావాసాల మధ్యలో పరిశ్రమ ఏర్పాటుకు కాలుష్య నియంత్రణమండలి ఇచ్చిన నివేదిక సరైనది కాదన్నారు. పబ్లిక్ హియరింగ్ నిర్వహించే వరకు పరిశ్రమ స్థాపించవద్దని కోరారు. వేలిముద్రలు పడని సుమారు 30మంది ఆసరా పింఛన్ల లబ్ధిదారులకు పెన్షన్ డబ్బు ఇవ్వడంలో ఇబ్బందులు పెడుతున్న పంచాయతీ కార్యదర్శి పోస్టుమాస్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఆత్మకూర న్(ఎం)మండలం కూరెళ్ల గ్రామానికి చెందిన జోగు రాములు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రతినెల తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రెవెన్యూశాఖకు 6, జిల్లా పంచాయితీ అధికారి 4, జిల్లా ఎంప్లాయ్‌మెంట్ 3, డీఈఈ హౌసింగ్, మునిసి పాలిటీ, అటవీశాఖ, పోలీసుశాఖ, ఆరోగ్యశాఖలకు ఒక్కొక్కటి చొప్పున అందాయి. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్‌షాలోమ్, జడ్పీ సీఈవో ఎన్.శోభారాణి, కలెక్టరేట్ ఏవో జగన్‌మోహన్‌ప్రసాద్, సూపరింటెండెంట్ రవికుమార్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తెరుచుకోని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలు




**భువనగిరి,తెలంగాణ దిశ:** ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల నిరవధిక బంద్ ప్రారంభమైంది. దసరా సెలవుల అనంతరం సో మవారం తెరుచుకోవాల్సిన కళాశాలలకు యాజమాన్యాలు తాళాలు వేసి నిరసన తెలిపాయి. కళాశాలల బంద్‌పై అవగాహన కొరవడిన కొం దరు విద్యార్థులు సెలవుల అనంతరం మొదటి రోజున రాగా, కళాశాలలకు తాళాలు వేసి ఉండడంతో వెనుదిరిగారు. రెండున్నర ఏళ్లుగా పెం డింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేసే వరకు కళాశాలల బంద్ కొనసాగిస్తామని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల యాజమాన్యాల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బొజ్జ సూర్యనారాయణరెడ్డి భువనగిరిలో తెలిపారు. ఉమ్మడి జిల్లా అంతటా నిరసన ర్యాలీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. యాజమాన్యాల ఆర్థిక ఇబ్బందుల పరిష్కారానికి అందరూ సహకరించాలని కోరారు. అదేవిధంగా ప్రైవేట్ డిగ్రీ కళాశాలల యాజమాన్యాల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరవధిక బంద్ పాటిస్తున్నట్లు మోత్కూరు మండల కేంద్రంలోని శ్రీసంతోష్, సాయిరాం డిగ్రీ కళాశాలల గేట్లకు సోమవారం బ్యానర్లు కట్టారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంటు, మహాత్మాగాంధీ యూనివ ర్సిటీ ప్రైవేట్ కళాశాలల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సిహెచ్. సత్యంగౌడ్ మాట్లాడుతూ, 2021–22 ఏడాదికి సంబంధించి 10శాతం, 2022–23కు సంబంధించి 70 శాతం, 2023–24కు సంబంధించి 100శాతం ఫీజు రీయింబర్స్‌మెంట్ ప్రభుత్వం నుంచి రావా ల్సి ఉందన్నారు. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంతో కళాశాల భవనాల అద్దెలు, లెక్చరర్ల వేతనాలు చెల్లించలేక, ఇతర నిర్వహణ ఖర్చులు భరించలేకపో తున్నామన్నా రు. విద్యార్థులు, ప్రైవేటు కళాశాలల్లో పని చేస్తున్న లెక్చరర్ల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని కోరారు. ప్రిన్సిపాళ్లు బి.విజయకుమార్, డైరెక్టర్ రాజు, లెక్చరర్లు పాల్గొన్నారు.

# యాసంగిలో తీరనున్న సాగునీటీ సమస్య



**మోత్కూరు,తెలంగాణ దిశ:** కరువు నేలపై జలసిరులు సవ్వడి చేస్తున్నాయి. మల్లన్న సాగర్ నుంచి గోదావరి జలాలు వస్తున్నాయి. గంధమల్ల చెరువు అలుగుపోస్తుడంతో రాజాపేట, యాదగిరిగుట్ట, ఆలేరు, మోటకొండూరు, ఆత్మకురు( ఎం), గుండాల మీదిగా తుంగతుర్తి నియోజకవర్గంలోని మోత్కూరులోని వంగాల, సదర్‌షాపురం నుంచి అడ్డగూడూరు మండలంలోని చిన్నపడిశాల చెక్‌డ్యామ్ వరకు జలకళను సంతరించుకుంది. గోదావరి జలాలు వస్తుండడంతో రైతుల మోములో ఆనందం కనిపిస్తోంది. ఏడాదిగా వానకాలం నుంచి సరైన వర్షాలు లేకపోవడంతో అడ్డగూడూరు మండలంలోని బిక్కేర్న వాగు చుట్టుపక్కల ఉన్న చెరువులు అడుగంటాయి. దీంతో వానాకాలం రైతులు అంతంత మాత్రంగానే వరి సాగు చేశారు. గోదావరి జ లాల రాకతో బిక్కేరు పరీవాహక ప్రాంతంలో భూగర్భ జలాలు పెరగనున్నాయి. యాసంగి సాగుకు నీటి సమస్య తీరే అవకాశం ఉంది. మోత్కూరు మండలం సదర్శాపురం చెక్ డ్యాంలో నీరు నిల్వ ఉండకుండా చెక్‌డ్యాం కింద నుంచి నీరు లీక్ అయి వెళ్లిపోతోన్నదని ఆ గ్రా మ రైతులు ఆవేదన చెందుతున్నారు. మో త్కూరు మండలంలో ఈ ఏడాది భారీ వర్షాలు కురవక పోవడంతో బిక్కేరు వాగులోకి నీరు రాలేదు. మోత్కూరు నుంచి అడ్డగూడూరు మం డలం ధర్మారం, లక్ష్మీదేవికాల్వ వరకు వందలాది మంది రైతులు బిక్కేరు వాగులో చేతి బోర్లు వేసి, కిలోమీటర్ల దూరం పైపులైన్లు వేసుకుని నీరు తీసుకెళ్లి పంటలు సాగు చేస్తున్నారు. ఈ యేడాది బిక్కేరు వాగులోకి నీరు రాకపోవడంతో వాగులో ఉన్న బోర్లకు నీటి ఎద్దడి ఏర్పడింది. దీంతో స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ సీఎం రేవంతరెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, నీటిపారుదల శాఖ ఉన్నతాధికారు ల దృష్టికి ఇక్కడి నీటి సమస్యను తీసుకెళ్లి గందమల్ల రిజర్వాయర్ నుంచి గోదావరి జలాలు వి డుదల చేయించారు.

బిక్కేరులో వస్తున్న గోదావరి జలాలు సదర్శాపురం చెక్‌డ్యాంలో ఏమాత్రం నిల్వ ఉండకుండా వచ్చిన నీరు వచ్చినట్టుగా చెక్ డ్యాం కిందనుంచి వెళ్లిపోతోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. చెక్‌డ్యాం నిర్మాణ లోపమే ఇందుకు కారణమని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై ఐబీ ఏఈ అమర్ మాట్లాడుతూ చెక్‌డ్యాంను పరిశీలించానన్నారు. ఒక చోట కొద్దిగా నీరు లీకేజీ అవుతున్నప్పటికీ చెక్‌డ్యాంలో నీరు నిల్వ ఉంటున్నదన్నారు. నీరు తగ్గాక లీకేజీ ఉన్న చోట మరమ్మతు చేయిస్తామన్నారు.

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుచేయాలి



**తుంగతుర్తి,తెలంగాణ దిశ:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటుచేస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను తుంగతుర్తిలో ఏర్పాటు చేయాలంటూ తుంగతుర్తి అభివృద్ధి సాధన సమితినాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మెయినరోడ్డుపై కళ్లకు గంతలు కట్టుకొని నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తుంగతుర్తికి మంజూరైన వ్యవసాయ మార్కెట్ యార్డును తిరుమలగిరి తరలించారని, ఇప్పుడు మరోసారి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను కార్యక్రమంలో సాధన సమితి సభ్యులు తడకమళ్ల రవికుమార్, గోపగాని శ్రీను, బొంకూరి మధు, మల్లేష్, నాగమల్లు, మల్లికార్జున, సురేష్, భానుప్రకాష్, మధు, సాయికుమార్, శ్రీకాంత, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పథకం అంతా సక్రమమే..!

తిరుపతి కాగజ్‌నగర్,తెలంగాణ దిశ: జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం అక్రమార్కులకు కల్పతరువుగా మారింది. గత వైకాపా పాలనలో ఇంట్లో ఉన్నా ఎంచక్కా వారి ఖాతాల్లోకి ఉపాధి నిధులు జమయిన దుస్థితి. నేతల ఒత్తిడి తోడు అధికారుల అవినీతితో ప్రజాధనం రూ.కోట్లలో పక్కదారి పట్టింది. సామాజిక తనిఖీలు ఘనంగా నిర్వహిస్తున్నామని చెప్పుకొనే అధికారులు.. పథకంలో జరిగిన తప్పిదాలు అరకొరగా బయట పెడుతున్నట్లు విమర్శలు లేకపోలేదు. ప్రభుత్వం మారడం, ప్రజల నుంచి ఫిర్యాదులు అందడం, కూటమి నేతలు గట్టిగా పట్టుబడుతున్న చోటే అవినీతి, అక్రమాలు స్పష్టంగా వెలుగు చూస్తున్నాయి. వారంరోజుల కిందట కేవీబీపురం మండలం కాట్రపల్లి సచివాలయంలో ఎంపీడీవో రెడ్డయ్య, ఏపీవో కుమారస్వామి విచారణ చేపట్టారు. వైకాపా మండల కన్వీనర్, వైకాపా ఎంపీపీ స్వగ్రామం కావడంతో ఐదేళ్లలో భారీ అవినీతి చోటుచేసుకుందంటూ గ్రీవెన్స్‌లో జిల్లా అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేయడంతో డొంక కదిలింది. విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. అంగన్‌వాడీ ఆయాలు, ఆశ కార్యకర్తలతోపాటు మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలు, 20 సంవత్సరాల కిందట గ్రామం విడిచిపెట్టి వెళ్లినవారు ఉపాధిహామీ పనులు చేసినట్లు చూపించి ఎంచక్కా నిధులు పక్కదోవ పట్టించారు. ఏడాది కిందట ఇక్కడ సామాజిక తనిఖీలు చేపట్టినా వారికి ఈ అవినీతి బాగోతం కనిపించలేదా అంటూ విచారణకు వెళ్లిన అధికారుల నుస్థానికులు నిలదీశారు. ఇలాంటిఘటనలు జిల్లాలో మరెన్నో..! కేవీబీపురం మండలం ఓళ్లూరు గ్రామంలో క్షేత్ర సహాయకురాలిగా పనిచేస్తున్న లీలావతి అవకతవకులకు పాల్పడినట్లు స్థానిక సర్పంచి సురేష్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాలతో ఈనెల 7వ తేదీన ఏపీడీ ప్రేమ్‌కుమార్, ఏపీవో కుమారస్వామి గ్రామానికి చేరుకుని విచారణ చేపట్టారు. దస్త్రాలు పరిశీలించి పీడీకి త్వరలో నివేదిక అందజేయనున్నారు. యర్రావారిపా లెంలో డ్వామా పీడీ శ్రీనివాస్‌ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామాజిక తనిఖీ బహిరంగ సభ అక్రమాలకే




పరాకాష్ఠ. 2023–24లో చేసిన పనుల్లో పెద్దఎత్తున అక్రమాలు జరిగినట్లు వెల్లడి కావడంతో ఏపీవో ఆశారాణి సహా క్షేత్ర సహాయకులు, కార్యాలయ సిబ్బంది మొత్తాన్ని సస్పెండ్ చేస్తున్నట్లు పీడీ ప్రకటించారు. సామాజిక తనిఖీలు.. మమ.. ఉపాధిహామీ పనుల్లో జరిగినతప్పిదాలపై నిర్వహించే సామాజిక తనిఖీలు మమ అనిపిస్తు ఒడటం సర్వత్రా విమర్శలకు దారితీస్తోంది. జిల్లాలో పలు మండలాల్లో నిర్వహించిన సామాజిక తనిఖీలు ఇదే విషయం స్పష్టం చేస్తున్నాయి. స్థానిక వైకాపా నేతల కనుసన్నల్లో నిధులు పక్కదారి పట్టినట్లు నెలరోజుల వ్యవధిలో వచ్చిన ఫిర్యాదులే చెబుతున్నాయి. ఏపీడీ, ఎంపీడీవో, ఏపీవో వంటి అధికారులు సైతం అయిదేళ్లలో వంతపాడినట్లు స్పష్టమవుతోంది. రికవరీలు ఎంత చూపాలో ముందే నిర్దేశించుకోవడం, ఆవెంటనే చెల్లించ డం వంటి చర్యలతో పక్కదోవ పట్టించారు. సామాజిక తనిఖీల్లో ఎక్కడ అవినీతి జరిగినా చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. పలు మండలాల్లో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి నివేదికలు ఇంకా అందలేదు. అవినీతి జరిగినట్లు ఫిర్యాదు అందితే విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం. సిబ్బందిపై వరుసగా చర్యలు తీసుకుంటున్నాం.

# గ్రామ పంచాయతీలకు జవసత్వాలు



అమలాపురం కాగజ్‌నగర్,తెలంగాణ దిశ: గ్రామ పంచాయతీల అభివృద్ధికి 100 రోజుల కార్యాచరణను కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు జిల్లాలోని గ్రామాల్లో పారిశుద్ధ్యం, నీటి సరఫరా, వీధి దీపాలు, ఇతర మౌలిక వసతుల కల్పనకు యంత్రాంగం ప్రణాళిక రూపొందించింది. గత వైకాపా ప్రభుత్వం పంచాయతీలను నిర్లక్ష్యం చేసి, నిధులను దారి మళ్లించి అభివృద్ధిని పూర్తిగా విస్మరించింది. కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధిపై దృష్టి సారించి నిధులు కేటాయించనుండటంతో జవసత్వాలు రానున్నాయి. పంచాయతీల్లో తాగునీటి వనరులకు సంబంధించిన పథకాలు, చెరువులు, పైపులైన్లు, కుళాయిలు ఎక్కడెక్కడ ఎన్ని, ఏ స్థితిలో ఉన్నాయో పరిశీలన, జియో ట్యాగింగ్ ఇప్పటికే మొదలైంది. గ్రామాల్లో వివిధ రకాల కొళాయి కనెక్షన్లపై కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది ఈ నెల 12 వరకు పల్స్ సర్వే నిర్వహించనున్నారు. నీటి నాణ్యత, పరిశుభ్రత, భూగర్భ జలాలు, నీటి వనరులను పరిశీలించి లబ్ధిదారు పేరిట యాప్‌లో నమోదు చేస్తారు. పారిశుద్ధ్య నిర్వహణపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు తొమ్మిది అంశాల్లో ఈ నెల 12 నుంచి 14 వరకు వారి మండల పరిషత్ కార్యాలయాల్లో శిక్షణ ఇస్తారు. మురుగు కాలువల నిర్వహణ, చెత్త, వ్యర్థాల నిర్మూలన, మురుగు గుంతల పూడ్చివేత, రహదారుల వెంట గడ్డి, తుప్పల తొలగింపు, ఎల్ఈడీ దీపాల నిర్వహణ వంటివి చేపడతారు. ఎస్‌బీఎం నిధుల నుంచి ప్రభుత్వం సరఫరా చేసిన ట్రాక్టర్లు, రిక్షాలు, డస్ట్ బ్లోయర్లు, హైప్రెజర్ క్లీనర్లు, బుష్ కట్టర్లు, ఇన్‌సినరేటర్లు, చెత్త డబ్బాలు ఉన్నాయా, ఏవిధంగా వినియోగిస్తున్నారనే సమాచారం సేకరిస్తారు. ముగ్గు, బ్లీచింగ్ నిల్వలు, వినియోగంపైనా వివరాలు తీసుకుంటారు. ఏదైనా సామగ్రి కొనుగోలు చేస్తే వెంటనే బిల్లులు ఆన్‌లైన్ చేస్తున్నారా లేదా అనే విషయాలపైనా ఆరా తీస్తారు. సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకువస్తారు. తడి పొడి చెత్తను వేరుచేసేందుకు గ్రీన్ అంబాసిడర్లను నియమిస్తారు. వీరికి 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వేతనాలు విడుదల చేస్తారు. వెక్టరు బోరన్ యాప్ ద్వారా వ్యాధులకు కారణమైన వాటిపై సర్వే నిర్వహిస్తారు. మురుగు, చెత్తకుప్పలున్న ప్రాంతాలను ఫొటోలు తీసి యాప్‌లో నమోదు చేస్తారు. ప్రతి శుక్రవారం డ్రైడే రోజు కార్యక్రమం చేపడతారు. 15వ ఆర్థిక సంఘం నిధుల్లో 50 శాతం డ్రెయిన్లు, తాగునీటి సరఫరాకు వెచ్చించాలి. గతంలో 15వ ఆర్థిక సంఘం నిధులు ట్రెజరీకి వచ్చేవి. ఇప్పుడు బిల్లులు అప్‌లోడ్ చేస్తే పంచాయతీలకు బ్యాంకుల ద్వారా చెల్లిస్తారు. నిబంధనల మేరకు గ్రామ పంచాయతీ డెవలప్‌మెంటు ప్లాను (జీపీడీపీ) ప్రకారం నిధులు వెచ్చించాలి. అక్టోబరు 2వ తేదీ నాటికి ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించి, సంపద సృష్టి కేంద్రాలకు తరలిస్తాం. అక్కడ చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలను వేరు చేసి, మిగిలిన వాటితో వర్మీకంపోస్టు తయారు చేస్తాం.

# సహకార సంఘాలకు బకాయిల భారం!




గుంటూరు కాగజ్‌నగర్,తెలంగాణ దిశ: గుంటూరు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ(డీసీ ఎంఎస్), ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు(పీఏసీఎస్) సేకరిం చాయి. అయితే వైకాపా ప్రభుత్వం మూడేళ్ల నుంచి ఆయా ఏజెన్సీలకు కమీషన్ చెల్లించకుండా బకాయి పెట్టింది. 2020–21 ఆర్థిక సంవత్సరం నుంచి ఇప్పటివరకు బకాయిలు చెల్లించకపోవడంతో డీసీఎంఎస్, పీఏసీఎస్‌లు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఇవి రెండూ రైతుల సంక్షేమ కోసం పనిచేసే సంస్థలు కావడంతో బకాయిలు ఆ సంస్థలకు భారంగా మారాయి. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమై పంటల సాగు ఊపందుకోవడంతో ఎరువులకు డిమాండ్ పెరిగింది. ఈనేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువులను డీసీఎం ఎస్, పీఏసీఎస్‌లు క్షేత్రస్థాయిలో సమకూర్చుతుంటాయి. వీటిలో గరిష్ఠ చిల్లర ధరకు ఎరువులు విక్రయించడంతో బహిరంగ మార్కెట్‌లో ఎరు వుల ధరలు పెరగకుండా కట్టడి జరుగుతోంది. అయితే గత వైకాపా ప్రభుత్వం మూడేళ్లు కమీషన్ సొమ్ము చెల్లించకుండా బకాయి పెట్టడంతో ఎరువుల కంపెనీలకు సొమ్ములు చెల్లించి ఎరువులు తెప్పించుకోవడంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రభావం ఎరువుల సరఫరాపై పడుతుందని ఆయా సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మద్దతు ధరకు ధాన్యం సేకరించే క్రమంలో డీసీఎంఎస్, పీఏసీఎస్‌లు సామగ్రి, ఉద్యోగులు, కూలీలను పెట్టి రైతుల నుంచి ధాన్యాన్ని సేకరించి పౌరసరఫరాల సంస్థకు అప్పగించారు. ఇందుకు క్వింటాకు రూ.32 ధాన్యం సేకరణ చేసిన డీసీఎంఎస్, పీఏసీఎస్‌లకు కమీషన్‌గా చెల్లిస్తారు. ఈ సొమ్మును ధాన్యం సేకరణ ఏడాది లేదా తర్వాత సీజన్ నాటికి చెల్లింపులు పూర్తిచేసేవారు. అయితే 2020–21 నుంచి ఇప్పటివరకు గత వైకాపా ప్రభుత్వం కమీషన్ చెల్లించకుండా బకాయిలు పెడుతూ వచ్చింది. డీసీఎంఎస్‌కు రూ.11.50కోట్లు, పీఏసీఎస్‌లకు రూ.2కోట్ల వరకు చెల్లింపులు చేయాల్సి ఉంది. ఈ విషయమై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థకు ఎప్పటికప్పుడు కమీషన్ సొమ్ము చెల్లించాలని కోరుతున్నా స్పందన ఉ ఒడటం లేదు. అయితే డీసీఎంఎస్, పీఏసీఎస్ సంస్థలు ధాన్యం సేకరణ చేసిన ఏడాదే కమీషన్ సొమ్ముకు సంబంధించి ఆదాయపు పన్ను, ఇతర పన్నులు కలిపి సుమారు 27శాతం వరకు చెల్లించారు. ఒకవైపు బకాయిలు రాకపోవడం, మరోవైపు ముందస్తు పన్నులు చెల్లించడంతో రెండు విధాలా ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎరువుల సీజన్ మొదలైనందున వెంటనే బకాయిలు విడుదల చేస్తే కొంత ఊరట లభిస్తుందని కోరుతున్నారు. వైకాపా ప్రభుత్వం చెల్లించకుండా పోయిన బకాయిలు ఇప్పుడు ఆయా సంస్థలకు శాపంగా మారాయి. రైతుకు మేలు చేస్తామని గొప్పలు చెప్పిన గత ప్రభుత్వం రైతులకు సేవలు అందించే సంస్థలకు బకాయిలు పెట్టి ఆర్థికంగా ఇబ్బందుల్లో నెట్టేయడంపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి సవిత

గోరంట్ల కాగజ్‌నగర్,తెలంగాణ దిశ: గోరంట్ల మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎన్నో పరిష్కరించాల్సి ఉంది. అన్నింటిపైనా దృష్టి సారించి ఒక్కొక్కటి పూర్తి చేస్తామని బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా మొదటిసారి గోరంట్ల మండలంలో ఆమె పర్యటించడంతో జనం నీరాజనం పలికారు. మల్లాపల్లిలో ఆపిల్‌పండ్ల గజమాలతో సత్కరించారు. గుమ్మయ్యగారిపల్లి కూడలిలో అంగన్‌వాడీ సిబ్బంది స్వాగతం పలికి మంత్రితో కలిసి కేకు కట్‌చేశారు. కోరేవాండ్లపల్లి ప్రాథమికోన్నత, గోరంట్ల ఉర్దూ ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటుచేసిన రాతపుస్తకాల పంపిణీలో మంత్రి పాల్గొన్నారు. గౌనివారిపల్లిలో చౌకధరల దుకాణం ప్రారంభించారు. అనంతరం గోరంట్లకు చేరుకుని ఆంజనేయస్వామి కాలనీలో సర్పంచి సరోజబాయి, ఎంపీపీ ప్రమీళ, మాజీ సర్పంచి చంద్రశేఖర్, కార్యదర్శి బాబురావుతో కలిసి సిమెంటు రహదారి, శివాలయం కాలనీలో వెంకటరమణప్ప సొంతనిధులతో నిర్మిస్తున్న సిమెంటు రహదారులకు భూమి పూజ చేశారు. పలు కూడళ్లలో ప్రసంగించారు. గోరంట్ల మండల ప్రజలకు రుణపడి



ఉంటానని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వైకాపా ప్రగల్భాలను తిప్పికొట్టామన్నారు. మండల కన్వీనర్ సోమశేఖర్, మండల నాయకులు ఉత్తమరెడ్డి, నరేష్, సుబ్రహ్మణ్యం, రఘునాథరెడ్డి, యువశేఖర్, శ్రీనివాసులు, జయచంద్ర, అజ్మతుల్లా, ఉమర్‌ఖాన్, శ్రీధర్, మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెత్తకుప్పలు ఇలా.. పారిశుధ్యమెలా?

పెద్దతిప్పసముద్రం కాగజ్‌నగర్,తెలంగాణ దిశ: పలు గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ అస్తవ్యస్తంగా మారి చెత్తకుప్పలు పేరుకుపోయి పరిశుభ్రత ప్రశ్నార్థకం గా మారింది. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకం వల్ల చెత్త సంపద కేంద్రాలు నిరుపయోగంగా తయారై పారిశుధ్యమెరుగునకు పెనుసవాలుగా నిలి చింది. గ్రామాల్లో పడిన చెత్తను డంపింగ్ యార్డులకు తరలించి చెత్త నుంచి సంపదను సృష్టించే విదానాన్ని 2014–19 సంవత్సరాల మద్యకా లంలో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పక్కా ప్రణాళికతో పటిష్టంగా అమలు చేసింది. ఇందులోభాగంగా మండలంలోని ఆయా పంచా యతీలకు లక్షలు వెచ్చించి డంపింగ్ యార్డు నిర్మాణాలు చేపట్టి వాటి నిర్వహణల కోసం గ్రీన అంబాసిడర్లను ఏర్పాటు చేసి వారిచే పని చేయించాల్సిన బాధ్యతలను ఆయా పంచాయతీలకు అప్పగించింది. అయితే 2019 సంవత్సరంలో అధికా రంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆయా గ్రామ పంచాయతీల్లో ఉన్న డంపింగ్ యార్డులను పట్టించుకోక పోవడంతో డంపింగ్ యార్డులు నిర్వీర్యమయ్యాయి. దీంతో ఆయా గ్రామాల్లో చెత్తాచెదారంతోపాటు మురుగు కాలువల్లో సైతం చెత్తతో పేరుకుపోయాయి. కాగా గ్రీన అంబా సిడర్లకు జీతాలు చెల్లించకపోవ డంతో చెత్తనుంచి సంపద సృష్టించే కేంద్రాలు నిరుపయోగంగా మారి పోయాయి. మండల కేంద్రమైన పీటీ ఎంలో ఉన్న డంపింగ్ యార్డు ఉ న్నా పంచాయతీ కార్మికులు చెత్తను డంపింగ్ యార్డులో కాకుండా బహిరంగ ప్రదేశాల్లో పారబోసి చెత్తకు నిప్పు పెడుతుండడంతో కాలు ష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. అదే విధంగా బూర్లపల్లె గ్రామంలో డంపింగ్ యార్డు ఉన్నప్పటికి చెత్తను అందులో వేయలేదు.



ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఇకనైనా ఆయా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ మెరుగవుపడుతుందని ప్రజలు ఆశిస్తున్నారు. ఆయా గ్రామా ల్లో ఉన్న డంపింగ్ యార్డులను సద్వినియోగం చేసుకుని చెత్తనుంచి సంపదను సృష్టించే కార్యక్రమాలను మొదలు పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. పెద్దమండ్యం గ్రామ పంచాయతీలో చెత్త సేక రణ వాహనం మరమ్మత్తులకు నోచుకోక నిరుపయోగంగా మూలనప డింది. వివరాల్లోకి వెలితే గత వైసీపీ ప్రభుత్వంలో స్వచ్ఛ భారత పథ కం ద్వారా పైలట్ ప్రాజెక్టు కింద పెద్దమండ్యం గ్రామ పంచాయతీకి చెత్త సేకరణ వాహనం కేటాయించారు. ఆ వాహనాన్ని ఆర్భాటంగా ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. అయితే గత ఒకటన్నర ఏడాది క్రితం ఆ వాహనం మరమ్మతులకు గురైంది. అప్పటి నుంచి వాహనాన్ని పట్టించుకోకపోవడంతో అది ప్రస్తుతం కదలేదని పరిస్థితి లో ఉంది.

# ఏనుగుల సంచారంతో భయాందోళన



వంగర కాగజ్‌నగర్,తెలంగాణ దిశ: మండలం లోని వీవీఆర్ పేట, రాజులగుమ్మడ గ్రామాల పరిసర ప్రాంతాల్లో ఆదివారం ఏనుగుల గుంపు సంచరించింది. ఈ గుంపులో ఆరు ఏనుగుల తో పాటు చిన్న ఏనుగు పిల్ల కూడా ఉంది. ఈ ఏనుగులు ఆయా గ్రామాల్లోని మొక్కజొన్న, వరి, కూరగాయ పంటలను నేలమట్టం చేశాయి. దీంతో ఆయా రైతులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ పరిధిలోని వంగర మండలంలోగల వీవీఆర్ పేట, రాజులగుమ్మడ గ్రామాల్లో సంచరిస్తున్న ఏనుగుల గుంపును తక్షణమే తరలించేలా అటవీ శాఖాధికారులు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రెండు గ్రామాల్లో ఏనుగులు పంటలను నాశనం చేస్తున్నాయని, దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. వాటిని మండలం నుంచి తక్షణమే తరలించాలని కోరారు. విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తమై ఆయా గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలుపుదలచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.గతంలో కూడా శ్రీహరిపురం, దేవకివాడ, మద్దువలస, మగ్గూరు, సంగాం, ఓనె అగ్రహారం గ్రామాల్లో కూడా పంటలను నాసనం చేశాయని ప్రస్తుతం ఆ పరిస్థితి తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోండ్రు ఆదేశించారు. ఈ విషయంపై అటవీ శాఖ ఉన్నతాధికారులుకు కూడా ఫిర్యాదు చేస్తామన్నారు.

# చెత్త వాహనాల్లోనూ నొక్కుడే !

భీమవరం కాగజ్‌నగర్,తెలంగాణ దిశ: పట్టణాల్లో చెత్త సేకరణకు ఉ పయోగిస్తున్న వాహనాలు మున్సిపాలిటీవి కావు. రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చింది. ఏజన్సీ ద్వారా వాహనాలు కేటాయించింది. మున్సిపాలిటీలకు వాహ నాలతో సంబంధం లేదు. ప్రతినెలా ఏజన్సీకి వాయిదా రూపంలో సొమ్ములు చెల్లించాల్సి ఉంటుంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ హయాంలో ఈ విధానాన్ని అమలు చేశారు. అవే వాహనాలు ఇప్పటికీ మున్సిపాలిటీల్లో చెత్త సేకరణకు ఉపయోగిస్తున్నారు. గతంలో ప్రజా?ధనాన్ని దుర్వినియోగం చేశారు. చెత్త పన్ను వసూలు చేసి బ్యాంకుల్లో జమ చేసేవారు. అక్కడ నుంచి నేరుగా ప్రభుత్వానికి వెళ్లిపోయేవి. ప్రభుత్వమే ఏజన్సీకి సొమ్ములు చెల్లించేది. ఇలా ప్రతినెలా వాయిదాలు చెల్లించేలా ఏజన్సీతో గత ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. దీని వెనుక పెద్ద కుంభ కోణమే జరిగిందంటూ ఇప్పుడు కూటమి నేతలు అనుమాని స్తున్నారు. లేదంటే త క్కువ ఖరీదుతో లభ్యమయ్యే వాహనాలకు పెద్ద మొత్తంలో ప్రతినెలా వాయిదాలు చెల్లించడమేమిటని కూటమి ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వం చెత్తపన్ను వసూళ్లను నిలిపివేసింది. దాంతో వాయిదాలు మొత్తం మున్సి పాలిటీలే చెల్లించే పరిస్థితి నెలకొంది. ప్రతినెలా లక్షలాది రూపాయలు చెల్లించాల్సి వస్తోంది. గడచిన ఆరు నెలల నుంచి బకాయిలు పేరుకు పోయాయి. భీమవరం మున్సిపాలిటీలోనే రూ. 1.20 కోట్లు బకాయి పడ్డారు. అంత పెద్దమొత్తంలో చెల్లించేందుకు మున్సి పాలిటీ వద్ద నిధులు లేవు. ఎలా చెల్లిస్తామంటూ అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ప్రభుత్వానికి లేఖ రాసేందుకు సిద్ధమవుతున్నారు. భీమవరం పురపాలక సంఘమే ఇలా ఆలోచిస్తోందంటే జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల పరిస్థితి ఎంత దయనీయంగా ఉంటుందో అర్థమవుతుంది.

# ధాన్యంలో దళారుల దందా!

తడ కాగజ్‌నగర్,తెలంగాణ దిశ: ఒకప్పుడు నెల్లూరు మొలగొలుకులు ఫేమస్. ఆరు నెలల పాటు రైతు శ్రమించి దిగుబడి చేసే ధాన్యం రకమది. దీనిపై అన్నివర్గాల వారు మక్కువ చూపేవారు. తర్వాత సన్నరకాలకు గిరాకి వచ్చింది. అందులో ముఖ్యమైంది బీపీటీ 5224 (బాపట్ల జిలకర) ధాన్యం. ఈ పంట కేవలం 90 రోజుల నుంచి వంద రోజుల్లోపు రైతు చేతికి వస్తుంది. తినేందుకు తియ్యగా.. తృప్తిగా అనిపించే రకం ధాన్యం. ప్రస్తుతం ఈ రకం ధాన్యం ధర పుట్టి రూ.26,450. ఈ రకానికి మార్కెట్లో గిరాకి ఏర్పడింది. ఇటీవల బీపీటీలను పోలిన ఎన్ఎల్ఆర్ 3449 (నెల్లూరు జిలకర) రకం ధాన్యం అందుబాటులోకి వచ్చింది. ఈ ధాన్యం 80 రోజుల్లోనే చేతికొస్తుంది. పైగా ఎటువంటి తెగుళ్లకు ఆస్కారం లేకుండా రైతు ఆశించిన స్థాయిలో దిగుబడి వస్తుంది. నాణ్యత అంతంత మాత్రమే. రుచి ఉండక పోవడంతో ఎవరూ ఇష్టపడడం లేదు. ధరల్లో సైతం భారీ వ్యత్యాసంఉంటుంది. ప్రస్తుతం ఎన్ఎల్ఆర్ 5224 పుట్టి ధర రూ.14,9 50గా ఉంది. అంటే బీపీటీ రకాలకు, ఎన్ఎల్ఆర్ 5224 రకం ధాన్యానికి మధ్య వ్యత్యాసం సుమారు రూ.11,500గా ఉంది. ఇదే దళారులకు, మిల్లర్లకు అవకాశంగా మారింది. బీపీటీ, ఎన్ఎల్ఆర్ రకాలు చూసేందుకు ఒకేలా ఉంటాయి. రైతులకు, మిల్లర్లకు తప్ప అందులో వ్యత్యాసం గుర్తించడం కష్టం. దీనికితోడు ఈ రెండు రకాల ధాన్యాలను ఆడించి బియ్యం చేస్తే ఇక ఎవ్వరూ కనిపెట్టలేరు. ఇదే దళారులకు అనుకూలమైంది.



రైతుల నుంచి రెండు రకాల ధాన్యాలను కొనుగోలు చేసే దళారులు, మిల్లర్లు కొన్ని ప్రదేశాల్లో ఈ రెండు రకాల ధాన్యాలను కలబోస్తారు. మూడు వంతుల బీజీటీ రకం ధాన్యంలో ఓ వంతు ఎన్ఎల్ఆర్ రకాన్ని కల్తీ చేసి విక్రయిస్తున్నారు. తద్వారా ఎన్ఎల్ఆర్ రకానికి కూడా బీపీటీ ధాన్యం ధరనే దళారులు వసూలు చేస్తున్నారు. ఈ దందా సూళ్లూరుపేట నియోజకవర్గంలోని సూళ్లూరుపేట, దొరవారిసత్రం, పెళ్లకూరు మండలాల్లో భారీ ఎత్తున జరుగుతున్నట్లు సమాచారం. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలొస్తున్నాయి.

# నగరపాలక అధికారులపై 'విజిలెన్స్'!

తిరుపతి కాగజ్‌నగర్,తెలంగాణ దిశ: తిరుపతి నగర పాలక సంస్థలో అవినీతి, అక్రమాలకు పాల్పడిన అధికారులపై విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తూ మంత్రి నారాయణ ఆదేశించారు. ఆమేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి విభాగపు స్పెషల్ చీఫ్ సెక్రటరీకి లిఖితపూర్వక ఆదేశాలిచ్చారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో తిరుపతి నగరపాలక సంస్థలో జరిగిన అవినీతి, అక్రమాలపై ప్రజాదర్బార్ (ఆర్టీజీ)లో భాగంగా మంత్రి నారా లోకేశ్‌కు టీడీపీ నేతలు ఫిర్యాదులు చేశారు. ఈక్రమంలో మంత్రి నారాయణకు తిరుపతి కార్పొరేషన్లోని అవినీతి అధికారుల గుట్టు విప్పాలని మంత్రి లోకేశ్ ద్వారా ఫిర్యాదులు వెళ్లాయి. దాంతో విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తూ నారాయణ నిర్ణయం తీసుకోవడంతో అవినీతి అధికారుల్లో గుబులు పట్టుకుంది. తిరుపతిలో జరిగిన ట్రాన్స్‌ఫర్‌బుల్ డెవల్‌పమెట్ రైట్ (టీడీఆర్) బాండ్ల కుంభకోణం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. రూ.4వేల కోట్ల టీడీఆర్ బాండ్ల కుంభకోణం జరిగినట్టు అప్పట్లో ప్రతిపక్ష టీడీపీ నేతలు ఆరోపించారు. అభివృద్ధి పేరుతో తుడా వేయాల్సిన మాస్టర్ ప్లాన్ రోడ్లను పక్కా ప్రణాళికతో తెరపైకి తీసుకొచ్చి స్థలాలు కోల్పోయిన వారి పేర్లతో బాండ్లు తీసుకుని కోట్లు కొల్లగొట్టారు. అగ్రికల్చర్,





రెసిడెన్షియల్ పరిధిలోని స్థలాలను కూడా కమర్షియల్‌గా రిజిస్ట్రేషన్ విలువ పెంచేసి భారీగా లబ్ధి పొందారు.

వైసీపీ నేతల జేబుల్లోకి దాదాపు రూ.400 కోట్ల వరకు వెళ్లినట్టుగా ఆరోపణలు ఉన్నాయి. అదేవిధంగా ఇంజనీరింగ్, రెవెన్యూ విభాగంలో ఇష్టానుసారంగా నిధులు దుర్వినియోగమయ్యాయన్న విమర్శలూ ఉ న్నాయి. ఇక గత ప్రభుత్వంలో వైసీపీ నేతలతో అంటకాగిన అధికారులపై కూడా విచారణ జరగనున్నట్టు తెలుస్తోంది.

# సాంకేతికతకు అగ్రస్థానం.. ఐఐటీ బాంబే

**కాగజ్‌నగర్,తెలంగాణ దిశ:** అడవిదేవులపల్లి:ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, బాంబే భారతదేశంలోని ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో ఒకటి. దీనిని 1958లో ముం బయిలోని పొవాయిలో 545 ఎకరాల విస్తీర్ణంలో స్థాపించారు. 100 మంది విద్యార్థులతో మొదలైన విద్యాలయం ఇప్పుడు 10 వేల మందికి చేరుకుంది. ఇక్కడ 15 కోర్సుల్లో 1,204 మందికి ప్రవేశం కల్పిస్తున్నారు. 2023లో అత్యధిక వార్షిక వేతనం రూ. 3.67 కోట్లు అందుకున్న వారు ఈ క్యాంపస్ నుంచే ఉన్నారు. గతేడాది 50 జేఈఈ అడ్వాన్స్‌డ్ టాపర్లలో 46 మంది దీన్నే ఎంచుకున్నారు. విశాలమైన క్యాంపస్, ప్రైమ్ లొకేషన్, గొప్ప ప్లేస్‌మెంట్స్, ప్రీమియర్ రీసెర్చ్ సదుపాయాలు, ప్రపంచస్థాయి సిబ్బంది కలిగి టాపర్లను ఆకర్షిస్తోంది. ఈ నేపథ్యంలో ఐఐటీ బాంబేలో పీజీ(ఎం.టెక్) చేస్తున్న మిర్యాలగూడకు చెందిన వడత్య వేదశ్రీపలు విషయాలు పంచుకున్నారిలా.. ‘ నాన్న వెంకట్రాం నాయక్ పెద్దవూర మండలం పోతునూరు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా, అమ్మ లావూరి పద్మ మిర్యాలగూడ మండలం జాలుబాయితండా ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్నారు. 2019లో బాంబే ఐఐటీలో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో చేరి.. 2023లో ఇంజినీరింగ్ పూర్తిచేసుకుని 2023 ఆగస్టు నుంచి ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో ‘ఎలక్ట్రానిక్ పవర్ సిస్టమ్’పై పీజీ(ఎంటెక్) చేస్తున్నా. విద్యార్థుల్లో ఆలోచన, ఆత్మస్థైర్యం పెంచేలా బోధన సాగుతోం ది. పుస్తకాల్లో లేని ప్రశ్నలు పరీక్షల్లో వస్తుండడంతో తాము నిరంతరం గ్రంథాలయాల్లో పుస్తకాలు, ఆన్‌లైన్‌లో సమాచారం సేకరించి నోట్స్‌ని ఏర్పాటు చేసుకుంటాం. పలు అంశాలపై చేసిన పరిశోధన పత్రాలను పరిశీలనకు పంపినప్పుడు, ప్రొఫెసర్లు పరిశీలించి, ఉత్తమమైనవాటిని ఇతరుల




కోసం ఆన్‌లైన్‌లో పెడతారు. హాస్టళ్లు, మెస్‌ల నిర్వహణలో విద్యార్థుల భాగస్వామ్యం ఉంటుంది. నెలవారీగా సమావేశాలు నిర్వహించి ప్రొఫెసర్ల పనితీరు, విద్యార్థుల సమస్యలపై చర్చిస్తారు. కళాశాల చుట్టూ చెట్లూ, సరస్సు,కొండలు ఉండడంతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంటుంది. ఆంధ్ర–తెలంగాణ లో నిర్వహించే వినాయక చవితి, దసరా, శ్రీరామనవమితో పాటు ఉత్తరాదిన నిర్వహించే దుర్గామాత ఉత్సవాలను క్యాంపస్‌లో ఘనంగా నిర్వహిస్తారు. సాంకేతికతతో పాటు, సాంస్కృతిక కళావారధిగా నిలు స్తుం డడంతో ఇది అగ్రస్థానంలో కొనసాగుతోందని’ చెప్పుకొచ్చింది. ఐఐటీ బాంబే అనేక సంఘాలను కలిగి ఉంది. సొసైటీలు, క్లబ్‌లు, ఇన్‌సింక్–డ్యాన్స్‌క్లబ్, ఫైన్‌ఆర్ట్స్ క్లబ్, ఫోర్త్‌వాల్ క్లబ్, లైఫ్‌స్టైల్ క్లబ్, మూడ్ ఇండిగో సాంస్కృతిక ఉత్సవాలు ప్రధా నమైనవి. నాటకాలు, సాహిత్యం, కళలు, లలితకళలు, సంగీతం, పండగల నిర్వహణ వంటి పలు అంశాలు ఐఐటీ బాంబేని అగ్రస్థానంలో నిలిపాయి.

# ప్రజలు అప్రమత్తంగా ఉండండి: కలెక్టర్



**నల్గొండ కాగజ్‌నగర్,తెలంగాణ దిశ:** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా తడిసిన పాత ఇళ్లు, మట్టి మిద్దెలు పడిపోయి ప్రాణహాని జరిగేందుకు అవకాశం ఉందని, అలాంటి ఇళ్ల నుంచి ప్రజలను తక్షణమే ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాల్లో ఉంచాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించా రు. భారీ వర్షాలపై ఆయన జిల్లా, మండల స్థాయి అధికారులతో టెలికాన్ఫరె న్స్ నిర్వహించారు. రహదారులపై నీరు ప్రవహిస్తున్న చోట రవాణా పునరుద్ధరణ చేయాలని, విద్యుత్తు, తాగునీటికి ఇబ్బందులు ఏర్పడిన చోట తగు చర్యలు తీసుకోవాలన్నారు. లోతట్టు ప్రాంతాల్లో నిలిచిన నీటిని బయటకు పంపాలని ఆదేశించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుం చి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ఎంపీడీవో, పంచాయతీ కార్యద ర్శులు, పురపాలిక కమిషనర్లు తమ ప్రాంతాల్లో తిరిగి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూసు కోవాలన్నారు. రహదారులను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు గమనిస్తూ కాజ్‌వేలు, కల్వర్టుల దగ్గర ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. సాగర్, మూసీ ప్రాజెక్టు గేట్లు తీసినందున లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో ప్రజలు, పశువులు, దిగవద్దని, మత్స్యకారులు చేపలు పట్టేందుకు వెళ్లకూడదని వివరించారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సహాయక, పునరావాస చర్యల్లో పోలీసు యంత్రాంగం సహకారం ఉంటుందన్నారు. అదనపు కలెక్టర్ టి.పూర్ణచంద్ర పాల్గొన్నారు జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సి.నారాయణరెడ్డి తెలిపారు. నార్కట్‌పల్లి మండలంలోని అమ్మనబోలు నుంచి రామంజపూరం, శాలి గౌరం వెళ్లే ప్రధాన మార్గం లోలెవల్ కల్వర్ట్ కావడంతో భారీ వర్షాల కారణంగా వరద నీరు ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఆ మార్గాన్ని ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి కలెక్టర్ సందర్శించి మాట్లాడారు. శిథిల నివాసాలు, వర్షాలు, వరద బాధితులకు ప్రభుత్వ భవనాల్లో వసతి కల్పించేందుకు ఏర్పాట్లు చేశామని కలెక్టర్ సి.నారాయణరెడ్డి చెప్పారు. నకిరేకల్ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలను ఎస్పీ శరత్‌చంద్ర పవార్‌తో కలిసి ఆయన పరిశీలించారు. స్వల్ప మరమ్మతులు అవసరం ఉందని, తాను సోమవారం సమీక్ష నిర్వహించి ఇక్కడి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని తెలిపారు. తమకు సౌకర్యాలు లేవని బాలికల తల్లిదండ్రులు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ పాఠశాలకు సొంత భవనం మంజూరైందని అన్ని సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ చెప్పారు. కూడా భారీ వర్షసూచన ఉన్నందున జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు కలెక్టర్ నారాయణరెడ్డి నకిరేకల్‌లో తెలిపారు. సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని కూడా రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

# కలెక్టరేట్ వద్ద రెండు పడక గదుల లబ్ధిదారుల నిరసన..

**భువనగిరి కాగజ్‌నగర్,తెలంగాణ దిశ:** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్‌ను రెండుపడక గదుల ఇళ్ల లబ్ధిదారులు ముట్టడించారు. భారాస, భాజపా, సీపీఎం, సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులు కలెక్టరేట్ గేటు ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వరంగల్– హైదరాబాద్ జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. రెండు పడక గదిలో మంజూరు చేసిన మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని నిరసించారు. గత 8 నెలలుగా రెండు పడక గదుల విషయాన్ని పట్టించుకోవడం లేదని విమర్శించారు. వెంటనే లబ్ధిదారులకు గృహప్రవేశాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భారీ వర్షాలు, వరదలు ఉన్నందున బ్రిడ్జిలు, కాజువేలు, కల్వర్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు. బీబీనగర్ మండలం రుద్రవెల్లి బ్రిడ్జిని ఆయన సందర్శించి మూసీ నది ప్రవాహాన్ని పరిశీలించారు. వరదలు ఎక్కువగా ఉన్నందున బ్రిడ్జిపై ఎవరిని అనుమతించవద్దని, చేపల వేటకు మత్స్యకారులను వెళ్లనివ్వవద్దని, బారికేడింగ్ బందోబస్తుతో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు. వాగులు, వరద నీరు పొంగి పొర్లుతున్నందున వాటి దగ్గరకు వెళ్లవద్దని ఆయన ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ముఖ్యంగా సెల్ఫీలు, ఫోటోగ్రాపులు తీసుకోవద్దని కోరారు. అనంతరం పోచంపల్లి మండలం



రామానందతీర్థ ఇనిస్టిట్యూషన్ సందర్శించి వృతి విద్యా కోర్సులలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. కోర్సులకు సంబంధించిన అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు. వృతి విద్యా కోర్సులను సద్వినియోగం చేసుకొని నైపుణ్యం సాధించాలని తెలిపారు. విద్యార్థినీ విద్యార్థుల వసతి గృహాలలో వారికి అందిస్తున్న భోజన వసతి సౌకర్యాలను పరిశీలించారు. వెంట బీబీనగర్ తహశీలుదారు శ్రీధర్, పోచంపల్లి తహశీలుదారు బేగంపేట శ్రీకాంత్ రెడ్డి, ఎం.డి.ఓ. భాస్కరరావు, మండల పంచాయితీ అధికారి, తదితరులు ఉన్నారు.

# నిరుపయోగంగా విక్రయ సముదాయాలు



**సిరిసిల్ల కాగజ్‌నగర్,తెలంగాణ దిశ:** ఆధునిక హంగులతో రైతుబజారును నిర్మించారు. అన్ని వసతులు కల్పించారు. అనువుగా ఉన్న సముదాయాలను వదిలి రహదారులపై విక్రయాలు సాగిస్తున్నారు. ఫలితంగా నిత్యం క్రయ, విక్రయదారులతో రద్దీగా ఉండాల్సిన రైతుబజార్ అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. అవగాహన కల్పించి సద్వినియోగం చేసుకునేటట్లు చూడాల్సిన అధికారులు ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో కోట్లాది రూపాయాలతో నిర్మించిన షెడ్లు పాడుబడుతున్నాయి. జిల్లా కేంద్రంలో పాత బస్టాండు సమీపంలోని వైద్యుల కాలనీ, కొత్త బస్టాండు ఎదురుగా, గాంధీచౌక్ సమీపంలో కూరగాయలు, పండ్ల విక్రయాలు సాగుతుంటాయి. సిరిసిల్ల పట్టణంలో సుమారు 300 మంది పైగా ఇదే వ్యాపారంపై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రధానంగా పాత కూరగాయల మార్కెట్‌లో వినియోగదారుల రద్దీ ఉంటుంది. పాత భవనంలో చోటు లేకపోవడంతో వీధుల్లోని రోడ్లపైనే అమ్మకాలు సాగుతున్నాయి. చేపలను రహదారి పక్కనే విక్రయిస్తున్నారు. అపరిశుభ్రమైన ప్రాంతంలో కడిగి ముక్కలుగా చేస్తున్నారు. దుమ్ముధూళి పడిన మాంసాన్ని తిని వినియోగదారులు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు లేకపోలేదు. అలాగే బయట అమ్మకాలు జరిపే విక్రయదారులు ఎండ, వానలతో నానా అవస్థలు పడుతున్నారు. రహదారిపై విక్రయాలు జరుగుతుండటంతో ట్రాఫిక్ సమస్య తీవ్రం అవుతుంది. ఆ దారి గుండా వెళ్లే ద్విచక్రవాహన చోదకులు చుక్కలు చూస్తున్నారు. అక్కడికి వచ్చే వారు రహదారి దాటుతుండటం, ఆటోలు నిలపడంతో సిద్దిపేట–సిరిసిల్ల ప్రధాన రహదారిపై కొంత ఇబ్బంది అవుతుంది.

సిరిసిల్ల రైతులు, కూరగాయల విక్రేతలకు సౌకర్యాల కల్పన దిశగా గత ప్రభుత్వం రైతు బజార్ నిర్మించింది. రూ. 5.17 కోట్లతో రెండేళ్ల క్రితమే సముదాయాలు రూపుదిద్దుకున్నాయి. ఆధునిక హంగులు,

సకల వసతులతో అందుబాటులోకి తెచ్చారు. సుమారు వంద మంది అమ్ముకునే సౌలభ్యం ఉంది. అక్కడికి వచ్చే వినియోగదారులు వాహన పార్కింగ్‌కు సైతం స్థలం అనువుగా ఉంది. అయినప్పటికీ అందులో విక్రయాలు చేసేందుకు రైతులు, వ్యాపారులు ముందుకు రావడం లేదు. అక్కడ కూరగాయలకు గుత్త వేలాలు మాత్రమే సాగుతున్నాయి.

# విద్యుత్తు కోతలు.. తీరని వెతలు?

**కాగజ్‌నగర్,తెలంగాణ దిశ:** సిర్పూరు– కాగజ్‌నగర్ నియోజకవర్గ పరిధిలో వరి సాగు ఎక్కువగా ఉంటుంది. సరిపడా నీటి వనరులు ఉన్నా.. అప్రకటిత కోతలతో అవస్థలు పడుతున్నామని రైతులు ఆవేదన చెందుతున్నారు. మొదట్లోనే పరిస్థితి ఇలా ఉంటే పంట చేతికివచ్చే దశలో చి'వరి'కి నీరందుతుందో లేదోనని కొందరు పొలా లను బీడుగా వదిలేస్తున్నారు. మరికొందరు దుక్కి దున్ని నాట్లు వేయకుండా వదిలేశారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. డిమాండ్‌కు అనుగుణంగా పై నుంచి సరఫరా లేక తరచూ అంతరాయం ఏర్పడుతోంది. దీనికితోడు సాంకేతిక సమస్యలు అన్నదాతల పాలిట శాపంగా మారాయి. మరోవైపు ఫిబ్రవరిలోనే ఎండలు మండుతుండటంతో విద్యుత్తు వినియోగం గరిష్ఠానికి చేరుతోంది. వీటి ప్రభావం పంటలపై పడుతోంది. త్రీఫేజ్ తిప్పలు..: జిల్లాలో దహెగాం, కౌటాల, సిర్పూర్(టి), కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, తిర్యాణి తదితర మండలాల పరిధిలో వరి ఎక్కువగా సాగవుతోంది. యాసంగిలో 52 వేల ఎకరాల్లో వరి సాగు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారుల అంచనా. ఏడు వేలకుపైగా వ్యవసాయ విద్యుత్తు కనెక్షన్లున్నాయి. వ్యవసాయానికి సంబంధించిన త్రీఫేజ్ విద్యుత్తు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు పోతుందో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు. కొందరు గంటల తరబడి మోటార్ల వద్దే నిరీక్షిస్తున్నారు. 10 ఎకరాల్లో వరితో పాటు కూరగాయలు సాగు చేస్తున్నా. కరెంట్ కోతలతో ఇబ్బంది అవుతోంది. వ్యవసాయానికి నాలుగైదు గంటలు



మాత్రమే త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా చేస్తున్నారు. రాత్రి వేళ కళ్లలో వొత్తులు వేసుకొని ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. చివరి మడులకు నీరు అందక పంటలు ఎండుతున్నాయి. విద్యుత్తు అధికారులు మాత్రం రెండు విడతలుగా 16 నుంచి 18 గంటల వరకు నాణ్యమైన త్రీఫేజ్ విద్యు త్తును అందిస్తున్నట్లు చెబుతుండగా, కేవలం అయిదు గంటలు మాత్రమే సరఫరా చేస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. జిల్లాలో వరి, మిర్చి, వేరుశనగ, మొక్కజొన్న, మినుములు, కూరగాయలు సాగు చేస్తున్నారు. వరి సాగుకు నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది. ఒక్కసారి ఎండితే మళ్లీ పుంజుకోవడం కష్టం. నిరంతరాయంగా మోటారు నడిస్తేనే అన్ని మడులకు నీరందుతుంది.

# వేతనం పెంచరు.. క్రమబద్ధీకరించరు

**సిరిసిల్ల కాగజ్‌నగర్,తెలంగాణ దిశ:** విద్యాశాఖలో గత పదమూడేళ్లుగా పని చేస్తున్న సమగ్రశిక్షా అభియాన్ ఉద్యోగులు చాలీ చాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారు. ఉద్యోగ భద్రత కల్పించి, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని గతంలో అధికారులు, ప్రభుత్వానికి వినతిపత్రాలు అందించారు. అయినా స్పందన లేకపోవడంతో 2023 ఆగస్టు 17 నుంచి 45 రోజుల పాటు సామూహిక రిలే నిరాహార దీక్షలు చేశారు. దీక్షలు విమరించి విధుల్లో చేరితేనే చర్చలు జరుపుతామని గత ప్రభుత్వం ప్రకటించడంతో విధుల్లో చేరారు. తరవాత ఎన్నికలు రావడం, కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా వీరి పరిస్థితి ఏర్పడింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ (సీఆర్‌పీ)లను స్కూల్ అసిస్టెంట్‌లకు సమానమైన విద్యార్హతలతో నియమించారు. డిగ్రీ, బీఈడీ, టెట్, పీజీ పూర్తి చేసిన వారు సీఆర్‌పీలుగా పని చేస్తున్నారు. వీరికి నెలకు వేతనం రూ. 19,350 మాత్రమే చెల్లిస్తున్నారు. అదేవిధంగా కేజీబీవీ, యూఆర్‌ఎస్‌ల్లో టీచింగ్, నాన్ టీచింగ్, కంప్యూటరు ఆపరేటర్లు, ఎంఐఎస్ సమన్వయకర్తలు, ఐఈఆర్‌పీలు, పీటీఐ, ఎమ్మార్సీ మెసేంజర్స్‌లు తదితరులు కూడా పని చేస్తున్నారు. వీరంతా వేతనాలు పెంచడంతో పాటు క్రమబద్ధీకరించాలని ఎంతోకాలంగా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. విద్యారంగంలో నిర్వహించే పనులతో పాటు ప్రభుత్వం నిర్వహించే ఇతర కార్యక్రమాలకు కూడా వీరిని వినియోగించుకుంటున్నారు.



మహిళా ఉద్యోగులకు ఆరు నెలల ప్రసూతి సెలవులు మంజూరు చేసి, క్లస్టర్ల సంఖ్యను పెంచడంతో పాటు పలు సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సీఆర్‌పీలు మండల విద్యాశాఖ పరిధిలో పని చేస్తున్నారు. వీరిని కాంప్లెక్స్ హెచ్‌ఎంలకు కేటాయించారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఒక్కో సీఆర్‌పీ వారి క్లస్టర్ పరిధిలో 15 పాఠశాలలను సందర్శిస్తుండగా, ఇతర జిల్లాల్లో పాఠశాలల సంఖ్యకు అనుగుణంగా సందర్శిస్తూ ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు నమోదు చేసుకొని అధికారులకు నివేదికలు అందజేస్తారు. రోజూ ఒక పాఠశాలను సందర్శించి ఆన్‌లైన్‌లో నమోదు చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరుతో పాటు మధ్యాహ్న భోజన వివరాలను పరిశీలిస్తారు.

# అనుసంధాన మార్గం పూర్తయ్యేనా!

**రామగుండం కాగజ్‌నగర్,తెలంగాణ దిశ:** నిత్యం రద్దీగా ఉండే గ్రామాలతో రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి అనుసంధానంగా ఉన్న ప్రధాన రహదారి నిర్మాణం ఆది నుంచీ నిర్లక్ష్యానికి గురవుతోంది. ఎల్కలపల్లిగేటు కాలనీ నుంచి గుంటూరుపల్లి, రొంపికుంట తదితర గ్రామాల మీదుగా మంథని – పెద్దపల్లి ప్రధాన రహదారిని కలిపే ఈ రోడ్డు నిర్మాణం కోసం డి.ఎం.ఎఫ్.టి. నిధులు రూ. 2.5 కోట్లు మంజూరయ్యాయి. అంచనాలు రూపొందించి టెండర్లు నిర్వహించడంలో జాప్యం నెలకొంటోంది. సుమారు ఆరు నెలల క్రితం టెండరు పూర్తికాకుండానే హడావుడిగా అప్పటి ప్రజాప్రతినిధులు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత పనులు మొదలుకాలేదు. శాసనసభ ఎన్నికలు పూర్తయ్యాక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ మొదటి సారిగా గ్రామీణ ప్రాంత సమస్యలపై నిర్వహించిన సమీక్షలో ఈ రోడ్డు సమస్యే ప్రధానంగా చర్చకు రావడంతో ఆయన శ్రద్ధ కనబరిచారు. టెండరు ప్రక్రియ పూర్తి చేసి జనవరి 30న శంకుస్థాపన చేయడంతో రోడ్డు నిర్మాణం పనులు మొదలయ్యాయి. డి.ఎం.ఎఫ్.టి. నిధులు రూ. 2.5 కోట్లతో ఫెర్టిలైజర్ సిటీ నుంచి రొంపికుంట వరకు తారు రోడ్డు నిర్మాణం కోసం పనులు చేపట్టగా కొంతభాగం సిమెంటు రోడ్డు నిర్మించారు. కేవలం ఎల్కలపల్లిగేటు కాలనీలో మాత్రం సిమెంటు రోడ్డు నిర్మించిన గుత్తేదారు ఆ తర్వాత తారు రోడ్డు నిర్మాణంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. కాగా రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లుగా ఎల్కలపల్లిగేటు కాలనీ నుంచి రొంపికుంట వరకు రోడ్డును చదును చేయించారు. కొన్నిచోట్ల ఉన్న రోడ్డును తవ్వించారు. నిర్మాణం చేపట్టకపోవడంతో ఆయా ప్రాంతాల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. గతుకుల రోడ్డుతో ప్రజలు, రైతులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో పలు మార్లు నామమాత్రంగా రోడ్డు నిర్మాణం,



గుంతల పూడ్చివేత పనులు చేపట్టినా కొద్ది రోజుల్లోనే నామరూపాల్లేకుండా పోయింది. దీనికి తోడుగా రామగుండం ఎరువుల కర్మాగారానికి నీటి సరఫరా కోసం రోడ్డును తవ్వి పైపులైన్లు వేశారు. పైపులైన్లు వేసే సమయంలో ఆయా గ్రామాల ప్రజలు అడ్డుకోగా పైపులైను నిర్మాణం పూర్తి కాగానే రోడ్డు వేస్తామని ఎరువుల కర్మాగారం యాజమాన్యం హామీ ఇవ్వడంతో వివాదం సద్దుమణిగింది. పైపులైను నిర్మాణం పూర్తికాగానే ఎరువుల కర్మాగారం యాజమాన్యం చేతులెత్తేసింది. ఎల్కలపల్లి, గుంటూరుపల్లి, రాణాపూరం, రొంపికుంట, సబ్బితం, పేరపల్లి, లింగాల తదితర అనేక గ్రామాలకు చెందిన రైతులు నిత్యం తమ వ్యవసాయ ఉత్పత్తులను రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో విక్రయించుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ద్విచక్ర వాహనాలు, సైకిళ్లపై కూరగాయలు, పాలు విక్రయించుకునే గ్రామీణులు గతుకుల రోడ్డుతో నానా తంటాలు పడుతున్నారు. వర్షాకాలంలో ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియక ప్రమాదాల బారిన పడుతున్నారు.

# నిధులున్నా.. నీరుగారిన నిర్వహణ

**జయశంకర్ భూపాలపల్లి కాగజ్‌నగర్,తెలంగాణ దిశ:** జిల్లాకు సాగునీరందే ఏకైక సాగునీటి కాలువ ఎస్సారెస్పీ డీబీఎం 38.. రేగొండ, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి, గణపురం మండలాల మీదుగా ఉప కాల్వలు ఉన్నాయి. వీటి ద్వారా చెరువులు నింపి సాగునీరు అందిస్తారు. కానీ, ఆయా మండలాల పరిధిలోని ఎస్సారెస్పీ కాల్వలు అస్తవ్యస్తంగా మారాయి. గతేడాది కురిసిన వర్షాలకు కాల్వలు దెబ్బతినగా, ఇప్పటికీ మరమ్మతుకు నోచుకోలేదు. నిధులు వచ్చినా కొన్నిచోట్ల పనులు ప్రారంభం కాలేదు. డీబీఎం 38 కాలువ జిల్లాలో 30 కిలోమీటర్ల మేర విస్తరించి ఉంది. పలుచోట్ల కాలువ లైనింగ్ ధ్వంసమైంది. వరదలకు గండ్లు పడ్డాయి. అని రైతులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. రేగొండ, చిట్యాల, టేకుమట్ల, గణపురం మండలాల్లో కాల్వల మరమ్మతుకు నీటిపారుదల శాఖకు రూ. 69.86 లక్షలు నిధులు వచ్చాయి. గణపురం మండలానికి రూ. 47.90 లక్షలు, చిట్యాల రూ. 12.15 లక్షలు, రేగొండ రూ. 7.83 లక్షలు, టేకుమట్ల రూ. 1.98 లక్షలు మంజూరయ్యాయి. ఇందులో టేకుమట్ల మండలంలో పనులు పూర్తయ్యాయి. రేగొండలో ఓ పిచ్చి మొక్కలు, తుప్పలు మొలచి కాల్వ పరిస్థితి అధ్వానంగా మారింది. కాల్వలు ఇలా ఉంటే.. వచ్చే వానాకాలం సీజన్‌లో పంటలకు నీరందుతుందా..? అని రైతులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. రేగొండ, చిట్యాల, టేకుమట్ల, గణపురం మండలాల్లో కాల్వల మరమ్మతుకు నీటిపారుదల శాఖకు రూ. 69.86 లక్షలు నిధులు వచ్చాయి. గణపురం మండలానికి రూ. 47.90 లక్షలు, చిట్యాల రూ. 12.15 లక్షలు, రేగొండ రూ. 7.83 లక్షలు, టేకుమట్ల రూ. 1.98 లక్షలు మంజూరయ్యాయి. ఇందులో టేకుమట్ల మండలంలో పనులు



పూర్తయ్యాయి. రేగొండలో ఒకచోట పూర్తికాగా మరో నాలుగు పనులు చేపట్టాల్సి ఉంది. మిగతా ప్రాంతాల్లో ఇప్పటికీ పనులు పూర్తికాలేదు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, వర్షాల కారణంగా పనులు ఆలస్యమయ్యాయని అధికారులు చెబుతున్నారు. రేగొండ మండల కేంద్రంలో ఎస్సారెస్పీ 38 డీబీఎం కాల్వ పిచ్చిమొక్కలతో ఇలా దర్శనమిస్తోంది. కొన్ని చోట్ల ఉపాధి హామీ పథకంలో కూలీలతో తొలగించినా.. కాల్వల మరమ్మతుకు నిధులు మంజూరయ్యాయి. టేకుమట్ల మండలంలో పనులు పూర్తయ్యాయి. రేగొండ, చిట్యాల, గణపురం మండలాల్లో పనులు చేపడతాం. ఉపాధి హామీ పథకంలో కొన్నిచోట్ల కాల్వల్లో పిచ్చి మొక్కలు తొలగించారు. ఇటీవల కురిసిన వర్షాలకు పనుల ప్రారంభానికి ఆటంకం కలిగింది. వర్షాకాలం సీజన్ కల్లా పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం.

# ఉక్కు'ను ఏర్పాటు చేసేంత వరకూ పోరాడుతాం: సిపిఎం



ప్రొద్దుటూరు కరువు సీమ రాయలసీమకు వెలుగు నింపాల్సిన కడప ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంపై జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఎందుకు మౌనంగా ఉన్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ ప్రశ్నించారు. స్థానిక స్త్రీ శక్తి భవన్‌లో సిపిఎం పట్టణ 3వ మహాసభ ముంతాజ్‌బేగం, పక్కీరయ్య అధ్యక్షతన ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభజన చట్టంలో పేర్కొన్న విధంగా వెనుబడిన రాయలసీమ నడిబొడ్డున ఉన్న కడప జిల్లాలో ప్రభుత్వ రంగ సంస్థ అయిన సెయిల్ ఆధ్వర్యంలో భారీ సమగ్ర ఉక్కు పరిశ్రమను నిర్మించి ప్రత్యక్షంగా పరోక్షంగా ఒక లక్ష కుటుంబాలకు ఉపాధి కల్పించాల్సి ఉందన్నారు. రాయలసీమలోని కరువులు వలసలు నివారించాలని పార్లమెంట్ రాష్ట్రపతి ఆమోదంతో చట్టంలోని 13వ షెడ్యూల్‌లో పొందుపరచినప్పటికీ అమలు చేయకుండ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాటివేస్తూ మాయమాటలు చెబుతూ వస్తున్నాయని విమర్శించారు. సిఎం చంద్రబాబు గతంలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని టిడిపి ఎంపీ సీట్లపై ఆదారపడి ఉందని కేంద్ర ప్రభుత్వంతో చర్చించి కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ నిర్మించేందుకు కృషిచేయాలని డిమాండ్ చేశారు. కడప-బెంగుళూరు రైల్వేలైన్ 20ఏళ్లుగా 20 కి.మీలు మాత్రమే పూర్తి చేశారని మిగతా రైల్వే లైన్ పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని తెలుగుగంగ, గాలేరు-నగిరి, హంద్రీ-నీవా, వెలిగొండ ప్రాజెక్టల పరిధిలోని రిజర్వాయర్ల పంట కాలువలు పూర్తి చేయాలని పేర్కొన్నారు. కడప జిల్లాలో కరువు మండలాలు ప్రభుత్వం ప్రకటించకపోవడం వ్యవసాయాధికారుల నిర్లక్ష్యమే కారణంగా భావించాలన్నారు. మహాసభల ప్రారంభానికి ముందు సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సీనియర్ నాయకులు పక్కీరయ్య జెండా ఆవిష్కరణ చేశారు. మహాసభల్లో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.మనోహర్, జిల్లా కమిటీ సభ్యులు వి.అన్వేష్, ప్రొద్దుటూరు పట్టణ కమిటీ సభ్యులు కె.సత్యనారాయణ పాల్గొన్నారు. ప్రొద్దుటూరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రజాసమస్యలే అజెండాగ భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు నిర్వహించాలని అనేక తీర్మానాలు మహాసభల్లో స్థానిక నాయకత్వం ప్రవేశపెట్టి మహాసభ ఆమోదించింది.

# స్థలం సమకూరితే..వ్యర్థాల సమస్యకు చెక్




అమలాపురం : 'రాష్ట్ర వ్యాప్తంగా ఏ పట్టణంలో చూసినా చెత్త కొండలా దర్శనమిస్తోంది. దానిని శుభ్రం చేయడానికి సుమారు రెండేళ్లు పడుతుందని ఉన్నతాధికారులు, మంత్రులు, చెబుతున్నారు. సుమారు రూ.వెయ్యి కోట్లు ఖర్చవుతుందంటున్నారు. ఎంత వ్యయమైనా ఏడాదిలోగా పురపాలికల్లోని చెత్తను తొలగించాలని ఆదేశాలు ఇచ్చాం..' అని గాంధీ జయంతి సందర్భంగా మచిలీపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. అయిదేళ్ల వైకాపా పాలనలో ప్రజల నుంచి చెత్త పన్ను ముక్కు పిండి మరీ వసూలు చేశారు. పారిశుద్ధ్య నిర్వహణకు తీసుకున్న చర్యలు మాత్రం శూన్యం. తడిచెత్త, పొడిచెత్త సేకరించలేక పోయారు. పట్టణాల ద్వారా వెళ్తున్న మురుగు కాలువలు సైతం వ్యర్థాలతో నిండిపోయాయి. పట్టణం పరిధిలో చెత్త నిల్వ చేస్తున్న డంపింగ్ యార్డులోని చెత్త నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా యార్డును ఖాళీ చేసేందుకు రెండేళ్ల క్రితంఓప్రైవేటు సంస్థకు అప్పగించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పురపాలక సంఘం నుంచి నిధులు కేటాయించారు. ఈప్రాజెక్టు విలువ రూ.2 కోట్లు. 75 శాతం బిల్లులు చెల్లించారు. కొంత చెత్తను వేరే చేసినా, ఇప్పటి వరకు డంపింగ్ యార్డు నుంచి తరలించలేదు.

అమలాపురం డంపింగ్ యార్డులో వేరుచేసిన వ్యర్థాలను తరలించేందుకు గుత్తేదారు సంస్థలకు కొన్ని నెలల పాటు సమయం పొడిగించారు. రోజూ సేకరించే చెత్త వేసేందుకు యార్డు పక్కన రైతులు స్థలం ఇచ్చేందుకు 2018లో అంగీకారం తెలిపారు. సంప్రదింపులు జరుపుతున్నాం. వారు భూములిస్తే సమస్య కొలిక్కి వస్తుంది.

# చిరుద్యోగులపై రాజకీయ కక్షలు తగవు

మార్కాపురం :చిరుద్యోగులపై రాజకీక కక్షలు తగవని, విధుల నుంచి తొలగించిన 21 మంది మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య డిమాండ్ చేశారు. కార్మికులు మున్సిపల్ కార్యాలయం ముందు గత 22 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న విషయం తెలిసిందే. రిలే దీక్షలను సోమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం మున్సిపల్ అధికారులు, అధికార పార్టీ నాయకులు చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారని విమర్శించారు. 20 ఏళ్లకుపైగా విధులు నిర్వహిస్తున్న కార్మికులను రాజకీయకక్ష సాధింపుతో విధుల నుండి నిలిపివేయడం మంచి పద్ధతి కాదని విమర్శించారు. వెంటనే కార్మికులను విధుల్లోకి తీసుకోకపోతే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కె.సుబ్బరాయుడు కార్మికులు గొట్టం హరికృష్ణ, షేక్ షబ్బీర్, పాల్వాది శీను, కనకయ్య, అబ్దుల్ హసిద్, హుస్సేన్, తప్పెట్ల శేషులు తదితరులు పాల్గొన్నారు.

# జీజీహెచ్‌లో మూలకు చేరిన వెంటిలేటర్లు



రాజమహేంద్రవరం వైద్యం: ఎంసీయూలో ఒకటి.. క్యాజువాలిటీలో మూడు..ఇదీ జీజీహెచ్‌గా మారి రెండేళ్లయిన రాజమహేంద్రవరం ఆసుపత్రిలో వెంటిలేటర్ల పరిస్థితి. పదుల సంఖ్యలో వెంటిలేటర్లు మరమ్మతులకు గురై మూలకు చేరినా పట్టించుకునే నాథుడే లేడు. దీంతో అత్యవసర చికిత్సకు వచ్చేవారికి చిక్కులు తప్పడం లేదు. రాజమహేంద్రవరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి నిత్యం పది మంది వరకు రోగులు అత్యవసర పరిస్థితుల్లో వస్తుంటారు. అందులో కొందరికి వెంటిలేటర్ అవసరం ఉంటుంది. తీవ్ర అస్వస్థతకు గురై అత్యవసర పరిస్థితుల్లో వెంటిలేటర్‌పై ఆసుపత్రికి వచ్చేవారికి పూర్తిస్థాయి వైద్య సేవలు అందడం లేదు. అలాంటి కేసులను కాకినాడ జీజీహెచ్‌కు రిఫర్ చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సాధారణంగా వెంటిలేటర్‌పై వైద్యమంటే ఎంతో ఖర్చుతో కూడుకున్న పని. పేద, మధ్యతరగతి ప్రజలకు జీజీహెచ్‌లో వెంటిలేటర్‌పై అందించే వైద్యం ఓ వరంలాంటిది. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో సేవలు అందక.. ప్రైవేటుకు వెళ్లలేక రోగులు నరకయాతన పడుతున్నారు. జీజీహెచ్‌లో వందకు పైగా వెంటిలేటర్లున్నాయి. ప్రస్తుతం హైబ్రిడ్ ఐసీయూ, ఎంఐసీయూ, క్యాజువాలిటీ కలిపి పదిలోపే పనిచేసేవి ఉన్నాయి. పనిచేయని వాటిని అలానే వదిలేశారు. హైబ్రిడ్ ఐసీయూ వద్ద గదిలో పదుల సంఖ్యలో వెంటిలేటర్లు అలాగే వదిలేశారు. తుప్పుపట్టి ఉన్నాయి. ఎన్ని మరమ్మతులకు గురయ్యాయో.. ఎన్ని పనిచేసేవి ఉన్నాయో తెలియని పరిస్థితి. క్యాజువాలిటీలో వెంటిలేటర్ కేసులు మూడుకంటే ఎక్కువ వస్తే ఇక అంతే సంగతులు. పాత కేసులను ఐసీయూలోకి మార్చి కొత్త కేసుకు వెంటిలేటర్ పెట్టాలి. ఐసీయూలోనూ కొన్నే పనిచేస్తున్నాయి. పనిచేయని వాటికి మరమ్మతులు చేసేందుకు తగిన సిబ్బంది ఉన్నా వాటిని అందుబాటులోకి తెచ్చి ఎందుకు వినియోగించడం లేదో అర్థంకాని పరిస్థితి. జీజీహెచ్‌కు ఒక బయో మెడికల్ ఇంజినీరు, నలుగురు టెక్నీషియన్లు ఉన్నారు. వందకు పైగా ఉన్నవాటికి మరమ్మతులు చేసి అందుబాటులోకి తెస్తే రోగులకు మేలు చేకూరుతుంది. సమస్యను ఆసుపత్రి సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆక్సిజన్ ఎక్కువ ఫ్లో అవసరమైనవారికి మాత్రమే ఉపయోగపడతాయని.. సాధారణంగా వెంటిలేటర్ కేసులకు ఇవి పూర్తిస్థాయిలో పనిచేయవని చెప్పారు.

# చేపలరేవు అన్నారు.. చేతులెత్తేశారు



కాకినాడ: వైకాపా ప్రభుత్వం మత్స్యకార ఓటు బ్యాంకు కోసం చేపల రేవును ఎరగా చూపి ఆశల వల విసిరింది. ఇదిగో.. అదిగో.. అంటూ అయి దేళ్లు గడిపేసింది.. ఎన్నికల ముందు వరకు ఊరించి పూర్తిచేయలేక చేతులెత్తేసింది. అవసరమైన భూమి పూర్తిస్థాయిలో కేటాయించకపోవడం, నిధులూ విదల్చకపోవడంతో పడకేసింది. ప్రాజెక్టు పూర్తవుతుందని, జీవన చిత్రం మారుతుందని ఎదురుచూసిన వేలాది మత్స్యకార కుటుంబాలకు నిరాశే మిగిలింది. దీంతో ఈ ప్రాజెక్టు పూర్తిచేసి భరోసా ఇచ్చే బాధ్యత కూటమి ప్రభుత్వం భుజాన వేసుకుంది. ఎక్కడ: ఉప్పాడ కొత్తపల్లి మండలంలోని అమీనాబాద్ తీరంలో చేపల రేవు నిర్మాణ పనులకు 2020 నవంబర్‌లో మత్స్యకార దినోత్సవ్ప రోజున అప్పటి సీఎం జగన్ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. రెండేళ్లలో నిర్మాణం పూర్తిచేస్తామని ఆర్భాటంగా ప్రకటించారు. ఏమైంది?: ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు పర్యవేక్షణలో మొదలైన ఈ పనులు 2023 మార్చి నాటికి పూర్తిచేయాలి. కానీ సాధ్యం కాలేదు. జెట్టీ, ఫిష్ హ్యాండ్లింగ్, వేలం ప్రాంగణం, ట్యూనా ఫిష్ హ్యాండ్లింగ్, ప్యాకింగ్, చేపలు ఎండబెట్టే యార్డు, మత్స్యకారుల శిక్షణ కేంద్రం, వలలు అల్లే షెడ్డు, బోట్ల మరమ్మతు కేంద్రాలు, ఐస్ ప్లాంట్, శీతల గిడ్డంగి తదితర వసతులు కల్పించాలి.. బ్రేక్ వాటర్ వాల్, టెట్రాపాడ్స్, భవన నిర్మాణ పనులు పూర్తికాలేదు. గత ప్రభుత్వం గుత్తేదారు సంస్థకు బిల్లులు చెల్లించకపోవడంతో నిర్మాణం నెమ్మదించింది. సమస్య ఎక్కడుంది?: చేపల రేవు 58.54 ఎకరాల్లో నిర్మించడానికి సిద్ధమైతే.. 28 ఎకరాలు నిర్మాణ సంస్థకు ప్రభుత్వం అప్పగించింది. హార్బర్ నిర్మాణంలో భాగంగా సముద్రం లోపలికి రెండు వైపులా రాతి కట్టడాలు నిర్మించడంతో కెరటాల ప్రభావం తగ్గి.. 12 ఎకరాల వరకు భూమి వినియోగంలోకి వచ్చింది. మరో 8 ఎకరాలపై వివాదం నెలకొనడంతో నిర్మాణం ముందుకు కదల్లేదు. మత్స్యకారుల పరిస్థితి ఏమిటి..?: చేపలరేవు అందుబాటులోకి వస్తే 2,500 వరకు పడవలు నిలపవచ్చు. 1.10 లక్షల మెట్రిక్ టన్నుల అదనపు మత్స్య సంపద సేకరించే వీలుంది. 50 వేల మత్స్యకార కుటుంబాలకు ఉపాధికి ఆస్కారం ఉంటుంది. వలలు అల్లుకోడానికి, చేపలు ఎండబెట్టుకోడానికి, వేటకు వెళ్లి పట్టిన చేపల నిల్వకు వసతులు సమకూరుతాయి. రాష్ట్ర ప్రభుత్వం 10 శాతం నిధులు.. 90 శాతం నాబార్డు వాటా రుణం, కేంద్ర ప్రభుత్వ మత్స్యకార మౌలిక వసతుల అభివృద్ధి నిధులు జోడించి చేపల రేవు నిర్మాణం పూర్తిచేయాలి. కూటమి ప్రభుత్వం అసంపూర్తిగా నిలిచిపోయిన ప్రాజెక్టుల సమీక్షలో అమీనాబాద్ చేపలరేవు చర్చకు వచ్చింది. న్యాయపరమైన చిక్కుల్లో ఉన్న స్థలం జోలికి వెళ్లకుండా అందుబాటులో ఉన్న భూమితో ప్రాజెక్టు పూర్తిచేయాలన్న నిర్ణయానికి వచ్చారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దీనిని పూర్తిచేస్తానని హామీ ఇవ్వడం..ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించడంతో మత్స్యకారుల్లో ఆశలు నెలకొన్నాయి.

# తెల్లబంగారానికి చీడపీడలు



పులివెందుల:తెల్లబంగారంగా చెప్పుకునే పత్తి పంటను చీడ, పీడలు వెంటాడుతన్నాయి. పత్తి పంటకు తెగులు సోకడం, లద్దెపురుగు విజృంభిస్తుండడంతో రైతులకు శాపంగా మారింది. ప్రతి చేలో ఏదోక రోగం సోకి పంట దెబ్బతింది. ఈ ఏడాది ఎండు తెగులు ఉధృతి ఎక్కువగా ఉంది. అంతేకాక దాదాపు నెల రోజులపాటు వర్షం లేకపోవడంతో ఆకులు ఎండి రాలిపోయాయి. డిసెంబరు వరకు పచ్చగా ఉండాల్సిన పొలాలు నెల ముందుగానే ఆకులు రాలి ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొదలు కాసిన కాయలు గింజ కట్టకుండానే పగిలాయి. ముందుగా పగిలిన పత్తి బరువు తూగదని రైతులు అల్లాడిపోతున్నారు. పదిహేను రోజుల కిందట వర్షం ఉంటే పూతంతా కాతగా మారేది. చెట్లు ఎండిపోయాక వర్షం కురిసిందని, ఈ వానతో ప్రయోజనం లేదంటున్నారు. మూడు సార్లు పత్తి ఏరాల్సి ఉండగా, ఒకే దఫాతో పత్తి సేకరణ పూర్తయ్యేలా ఉందని రైతులు వాపోతున్నారు. ఈ ఏడాది పత్తిలో లద్దె పురుగు ఉధృతి అధికంగా ఉంది. మాయదారి చీడ రైతుల ఆశలను తొలిచేసింది. కాయలు పెరిగే దశలో పురుగు ఎక్కువకావడంతో రైతులకు దిక్కుతోచడం లేదు. రోజుల వ్యవధిలోనే ఆకు, పూత, పిందె, కాయలను తినేస్తున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. పురుగు నియంత్రణకు రైతులు పాడరానిపాట్లు పడుతున్నారు. వేలకు వేలు ఖర్చు పెట్టి మందులు స్ప్రే చేస్తున్నారు. గతంలో ఒకేసారి పురుగు మందు స్ప్రే చేస్తే లార్వా నుంచి పురుగుల వరకు నాశనం అయ్యేవి. పురుగులను అదుపు చేసేందుకు ఒక్కో రైతు మూడు సార్లు మందులు పిచికారీ చేశారు. మందు స్ప్రే చేసిన వారం పదిరోజుల్లో చేలల్లో పురుగులు మళ్లీ కనిపిస్తున్నాయని రైతులు పేర్కొంటున్నారు. పెరిగిన విస్తీర్ణం.. తగ్గనున్న దిగుబడిఈ సీజన్‌లో జిల్లాలో గతేడాది కంటే ఈ ఏడాది 12 వేల ఎకరాల్లో పత్తి సాగు విస్తీర్ణం పెరిగింది. సాగు విస్తీర్ణం పెరిగినప్పటికీ ప్రతికూల పరిస్థితులు, చీడపీడల కారణంగా దిగుబడులు తగ్గనున్నాయి. చెట్టుకు వందకుపైగా కాయలు ఉండాలి కానీ.. 20 నుంచి 25 మాత్రమే ఉన్నాయి. ఉన్న కాయలు కూడా సైజు పెరగడం లేదని అంటున్నారు. సాధారణంగా ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుంది. అలాంటిది 5 నుంచి 6 క్వింటాళ్లు దిగుబడి రావడమే కష్టమని రైతులు అంటున్నారు.సగం చేను ఎండిపోయిందినాలుగు ఎకరాలు కౌలుకు తీసుకొని పత్తి వేశాను. మొదట మంచి గా ఎదిగింది. పదిహేను రోజుల కిందట తెగులు సోకింది. వారం పది రోజుల్లోనే సగం చేను ఎండిపోయింది. మిగతా చెట్లు కూడా వదలిపోతున్నాయి. ముం దుగా కాసిన కాయలే తప్ప, ఆ తర్వాత వచ్చిన పూత కాత రాలిపోయింది. ఏటా మూడు సార్లు పత్తి ఏరే వాళ్లం.. ఈ సారి ఒక్క సారికే చేను ఖాళీ అయ్యేలా ఉంది.- గంగమ్మ, పత్తి రైతు, పెర్నపాడు, వేముల మండలం లద్దె పురుగు లొంగడం లేదుపొగాకు లద్దెపురుగు పత్తికి తీవ్రంగా నష్టం చేస్తోంది. ఈ ఏడు వర్షాలు లేక చేలు సరిగ్గా ఎదగనే లేదు. పూత, కాతను దక్కించుకుందామంటే లద్దె పురుగు దాపురించింది. పురుగులు ఆకులను మేసి జల్లెడలా మారుస్తున్నాయి. రెండుమూడు రోజుల వ్యవధిలోనే చేనంత మేసేస్తున్నాయి. పూత, గూడ, కాయలను తినేస్తున్నాయి. ఇప్పటికి మూడు సార్లు పురుగు మందు పిచికారీ చేశాను. మందుకు పురుగులు లొంగడం లేదు. పురుగు మందులకు వేలకు వేలాది రూపాయలు ఖర్చవుతోంది.- నాగేశ్వర్‌రెడ్డి, రైతు, లింగాలవర్షాభావంతో తగ్గిన దిగుబడినాలుగు ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నా.. వర్షాలు మొదట్లో మంచిగా కురిశాయి. దీంతో చెట్లు ఏపుగా పెరిగినా కాయలు లేవు. కొంత పూత దశలో ఎండ వేడికి రాలిపోగా.. మరికొన్ని కాయలు వచ్చిన తర్వాత రాలిపోయాయి. చెట్టుకు 20 కాయలకు మించి లేవు. తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదు

# ప్రైవేటు పాఠశాల కోసం పార్కు అభివృద్ధా...?



పీఎం పాలెం,:ఇళ్ల ముందు పార్కులు అభివృద్ధి చేయాలని ప్రజలు ఎన్నిమార్లు వినతులు ఇచ్చినా పట్టించుకోని జీవీఎంసీ అధికారులు.... ఓ ప్రైవేటు పాఠశాల విన్నపంతో పార్కు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నారు. పీఎం పాలెం క్రికెట్ స్టేడియం సమీపంలో వేంకటేశ్వరస్వామి ఆలయం పక్కన జీవీఎంసీ పార్కు స్థలం ఉంది. దీనికి సమీపంలో ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలకు క్రీడా మైదానం లేదు. పలువురు తమ పిల్లలు శారీరక క్రీడలకు దూరమవుతున్నారని సంబంధిత పాఠశాలలో చేర్పించేందుకు వెనకడుగు వేస్తున్నారు. దీంతో పాఠశాల యాజమాన్యం జీవీఎంసీ అధికారులతో అంతర్గత చర్చలు జరపడంతో వారు సైతం పచ్చజెండా ఊపినట్లు తెలిసింది. వెంటనే దీని అభివృద్ధికి సుమారు రూ.20 లక్షలు మంజూరు చేసేందుకు ప్రణాళికలు చేస్తున్నారని సమాచారం. త్వరలోనే పలు క్రీడా పరికరాలతో పార్కును సిద్ధం చేస్తారనే చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో జీవీఎంసీ రెండు రోజుల క్రితం పార్కు ఆవరణలో పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రత చర్యలు పూర్తి చేసింది. పాఠశాల యాజమాన్యం లోతట్టుగా ఉన్న పార్కులో మట్టిని వేసి చదును పనులు చేసింది. ఇదే ప్రాంతంలో జనావాసాల మధ్య విశాలమైన రెండు పార్కులను అభివృద్ధి చేయాలంటూ స్థానికులు పలుమార్లు అధికారులకు విన్నవించినా ఇంత వరకు కార్యరూపం దాల్చలేదు. ఈ పార్కు విషయంలో జీవీఎంసీ అధికారులు అత్యుత్సాహం చూపడంపై విమర్శలు వస్తున్నాయి.

# నిర్వాసితుల భూములను కాపాడాలి



ముద్దనూరు: అన్యాక్రాంతమైన గండికోట నిర్వాసితుల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, నిర్వాసితులకు పట్టాలు ఇవ్వాలని వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి వి.అన్వేష్, డివైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శివకుమార్ డిమాండ్ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నిర్వాసితులతో కలిసివారు తహశీల్దార్ వరద కిషోర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అన్వేష్ మాట్లాడుతూ గండికోట నిర్వాసిత ప్రజలకు ప్రభుత్వం ముద్దనూరులోని చౌటిపల్లె గ్రామంలో కేటాయించిన భూములు అన్యాక్రాంతం అయ్యాయన్నారు. నిర్వాసితులకు ముద్దనూరులోని మంగపట్నం రెవెన్యూ పొలంలో కేటాయించిన భూములకు జిల్లా అధికారులు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేశారన్నారు. దీంతో ఆ భూములు స్థానికులు, కొందరు అక్రమార్కులు, రాజకీయ నాయకులు వందలు ఎకరాలు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. చౌటిపల్లి గ్రామం నిర్వాసితులకు కోసం అప్పటి ప్రభుత్వం 2010లో 869 ఎకరాల భూమి కేటాయించి, కంప చెట్లు, పొదలు తొలగించేందుకు రూ. 31,29,696 ఖర్చు చేసిందన్నారు. ఇప్పటికే అసైన్ మెంట్ ఆమోదం పొందిన భూములకు పట్టాలు మంజూరు చేయాల్సింది ఉందన్నారు. జిల్లా ఉన్నతాధికారులు,ప్రజా ప్రతినిధులు నిర్వాసితుల భూములకు పట్టాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహించారన్నారు. అన్యక్రాంతమైన భూములను కూటమి ప్రభుత్వం వెంటనే స్వాధీనం చేసుకుని నిర్వాసితులందరికీ, ప్రతి కుటుంబానికి మూడు ఎకరాల చొప్పున భూ పంపిణీ చేసి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నిర్వాసితులకు చెల్లించాల్సిన రూ. 3.5 లక్షలు ఇవ్వలేదన్నారు. నిర్వాసితులు అధికారులను అడిగితే బడ్జెట్ లేదని దాటేస్తున్నారన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రూ. 12 లక్షల అమలు చేస్తామని వాగ్దానం చేశారన్నారు. వెంటనే నిధులు విడుదల చేసి నిర్వాసితులందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల నిర్వాసితులను కలుపుకుని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో చౌటపల్లి నిర్వాసితులు రామలింగారెడ్డి యోహాన్, మాజీ ఎంపిటిసి సభ్యులు గురునాథ పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాల నిర్మాణంపై నీలినీడలు



మార్కాపురం: మార్కాపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణంపై నీలి నీడలు కమ్ముకున్నాయి. గత మూడు నెలలుగా నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఈ పనులను దక్కించుకున్న మెగా కంపెనీ కూడా యంత్ర సామగ్రిని తరలించే పనిలో ఉంది. మెడికల్ కళాశాల నిర్మాణం నిలిచిపోతుందేమోనని పశ్చిమ ప్రాంత ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మార్కాపురం ప్రాంతం వైద్య రంగంలో పూర్తిగా వెనుకబాటులో ఉంది. మెరుగైన వైద్యం కోసం వందల కిలో మీటర్లు ప్రయాణించాల్సి వచ్చేది. ఆపద సమయాల్లో అత్యవసర సేవలు అందుబాటులో లేక దూర ప్రయాణం చేయాల్సి వచ్చేది. ఒంగోలు, గుంటూరు, విజయవాడ, కర్నూలు నగరాలకు చేరేందుకు గంటల పాటు సమయం పట్టేది. ఈ లోగా ఎందరో రోగులు మార్గమధ్యంలో మరణించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఈ నేపథ్యంలో గత వైసిపి ప్రభుత్వం మార్కాపురం ప్రాంతంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల అవసర మని గుర్తించింది. అందుకోసం మార్కాపురం సమీపంలోని రాయవరం వద్ద 53 ఎకరాల స్థలాన్ని సేకరించింది. ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణం కోసం రూ.473 కోట్లు కేటాయిం చింది. ఈ పనులను మెగా ఇంజనీరింగ్ కంపెనీ దక్కిం చుకుంది. నిర్మాణ పనుల ను అప్పటి ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కరోనా సమయంలో వర్చువల్ ద్వారా శంకుస్థాపన చేశారు. మార్కాపురం ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అత్యవసరమని తలచిన ప్రభుత్వం 2024 సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలని నిర్ణయించింది. మెగా కంపెనీ కూడా నిర్మాణ పనులను వేగవంతం చేసింది. 30 శాతానికి పైగా పనులు పూర్తి చేసింది. పూర్తి స్థాయిలో పనులు పూర్తవ్వాలంటే మరో రెండేళ్ల పాటు సమయం పట్టనుంది. ముందుగా నిర్ణయించిన 2024 సెప్టెంబరులో మెడికల్ కళాశాలను నిర్వహణలోకి తీసుకురావాలనే సంకల్పంతో మార్కాపురంలోని ప్రభుత్వ జిల్లా వైద్యశాలను సర్వజన వైద్యశాలగా మార్పు చేశారు. ఆ వైద్యశాలలో కొన్ని భవనాలు నిర్మించారు. మెడికల్ కళాశాలకు సంబంధించిన వసతు లన్నీ కల్పించారు. కొంద రు వైద్యులను, వైద్య సిబ్బందిని నియమిం చారు. ఇక్కడ పరిస్థితు ల దృష్ట్యా మెడికల్ కళాశాలను నిర్వహించా లని కోరు తూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కోరిన సంగతి తెలిసిందే. ఇంతలో సార్వత్రిక ఎన్నికలు రానే వచ్చాయి. ఆంధ్రప్రదేశ్‌లో వైసిపి ఓటమిపాలైంది. టిడిపి కూటమి అధికారంలోకి వచ్చింది. గత ప్రభుత్వ కాలంలో ప్రారంభించిన మెడికల్ కళాశాలల నిర్మాణం తాత్కాలికంగా నిలుపుదల చేసింది. అందులో మార్కాపురం ప్రభుత్వ మెడికల్ కళాశాల కూడా ఉంది. మొత్తానికి మూడు నెలలుగా నిర్మాణ పనులు ముందుకు సాగలేదు. ఈ పాటికే మెడికల్ కళాశాలకు సంబంధించిన అనేక భవనాలు పూర్తి చేసుకున్నాయి. చుట్టూ ప్రహారీ గోడ కూడా నిర్మించారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తరువాత మెడికల్ కళాశాల నిర్మాణం నిలిచిపోయిందనే ప్రచారం జరుగుతోంది. దీనిపై అధికార పార్టీ నేతలు ఎలాంటి ప్రకటనా చేయకపోవడంతో ప్రజల్లో అపనమ్మకం ఏర్పడింది. ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులు దక్కించుకున్న మెగా ఇంజనీరింగ్ కంపెనీ నిర్మాణ బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్లు తెలిసింది. బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని సమాచారం.

# కాలం అనంతం.. భూమి విశాలం



ఆధునిక మానవుడు అవనీతలంపై అవతరించిన నాటి నుండి కాలానికి ఎదురీదాలని ఎన్నెన్ని సాహసాలు చేస్తూ వచ్చాడో చెప్పలేము. ఎక్కడో తూర్పు ఆఫ్రికా నుంచి తెరలు తెరలుగా, గుంపులు గుంపులుగా మహా నదీనదాలు, సాగరాలు దాటుకుంటూ భూమండలం అంతా విస్తరించిన అతని తెగువనూ, పట్టుదలనూ తలచుకుంటే మనల్ని సంభ్రమాశ్చర్యాలే కాదు, ఉత్తేజోద్వేగాలూ చుట్టుముడతాయి. ఆధునిక మానవుడి ఊహకైనా అందని విషయమిది. చాలామందికి ఒప్పుకో బుద్ధెయ్యదు గానీ వాస్తవం వాస్తవమే! అక్షరాలా ఆఫ్రికా మనందరికీ పుట్టిల్లు! మూడు లక్షల ఏళ్ల నుంచి మన హెూమోసేపియన్ల ప్రయాణం ఇలా ఎక్కడి నుంచి ఎక్కడెక్కడికో కొనసాగుతూనే వుంది. ఇప్పటికీ ఒక్క మన దేశం నుంచే 1.40 కోట్ల మంది విదేశాల్లో పని చేస్తున్నారంటే ఈ ఒరవడి ఎంత తీవ్రమైందో, సహజమైందో చెప్పనక్కరలేదు. గత పదేళ్లలో పద్దెనిమిది లక్షల మంది దేశ పౌరసత్వం వదులు కొన్నారంటే లోకం ఎటువైపు పయనిస్తోందో తెలుస్తూనే వుంది. మధ్యలో ఎన్ని అవాంతరాలో, వాటి నుంచి ఎన్ని అనుభవాలో ఎన్ని సాహసాలో, వాటి వెంట ఎన్ని విజయాలో, విలయాలో ఇవిగాక ఎన్ని ప్రాకృతిక విపత్తులో సామాజిక విప్లవాలో దీన్నంతా "చరిత్ర" అనుకుంటే ఇందు నుంచి ఏ ఒక్కరిని విడదీసి చూడలేము. గుంపులని, తెగలని, జాతులని, కులాలని, మతాలని, సంస్కృతులని, దేశాల్ని మనల్ని మనం ఎంత విడదీసుకున్నా లోతుల్లోకి పోతే మనమంతా కలిసే ఈ చరిత్రను నిర్మించుకున్నాం. మనలో ఒకరు భీరులూ లేరు, మరొకరు మహా వీరులూ లేరు. ఒకరు పరాజితులు, ఇంకొకరు విజేతలు కూడా లేరు. విస్తరణలో, వెతుకులాటలో తప్ప వీటిలో ఆక్రమణలూ లేవు అధిపత్యాలూ లేవు. ఏది మంచో ఏది చెడ్డో విడదీయలేము. ఏది పురోగమనమో, ఏది తిరోగమనమో చెప్పలేము. ఏది అభివృద్ధో, ఏది కాదో తీర్పునివ్వ లేము. మనం స్తబ్దంగానే వున్నామో, పరిగెత్తుతున్నామో అర్థం కాదు. మన కళ్ళ ముందే మహా నాగరికతలు కనుమరుగయ్యాయి. నియంతలూ, చక్రవర్తులూ అనామకులయ్యారు. తత్వవేత్తలు కాలం చెల్లిన వాళ్ళయ్యారు. వాస్తవంగా గోచరిస్తున్నది ఒక్కటే కాల ప్రవాహం! అన్నిటినీ, అందరినీ గర్భస్థం చేసుకోగల అనంత కాల ప్రవాహం. ఈ మహా ప్రయాణంలో అక్కడక్కడ మజిలీలు. అప్పుడప్పుడు మలుపులు. ఇవే మనకు మిగిలిన కొండ గుర్తులు. వాటి చుట్టూనే మనం భ్రమిస్తుంటాం. అడపాదడపా ఆవేశపడుతుంటాం. మధ్య మధ్యలో నిరాశ చెందుతుంటాం. ఉత్తేజాల నిర్వేదాల ఉయ్యాలలో ఈ చివరకు ఆ చివరకు ఊగుతుంటాం. "ఏవి తల్లీ నిరుడు కురిసిన హిమ సమూహములు" అంటూ వేదనా గీతికలు పాడుతుంటాం. అయినా మనిషికి అంతర్గతంగా ఏ ప్రాణికి లేని అవసరాలున్నాయి. జ్ఞాన తృష్ణ వుంది. అన్వేషణా దాహం వుంది. వాటికి తోడుగా సాహసాలు, త్యాగాలు వున్నాయి. అన్నిటి కంటే మించి అత్యద్భుతమైన ఉమ్మడితనం వుంది. ఇచ్చి పుచ్చుకోవడాలున్నాయి.

శాస్త్ర సాంకేతిక రంగాల్లో విప్లవం విస్తరిస్తున్న కొద్దీ, మనిషి జోక్యానికి హద్దులు అంతరిస్తున్న కొద్దీ మానవుడిలో కాలాన్ని సవాలు చేయగల నన్న ధీమా పెరుగుతోంది. తన పయనంలో పరమాణు భాగం కూడా పూర్తికాలేదన్న స్పృహ అతనికి నిద్ర లేకుండా చేస్తోంది. ఈ క్రమంలో అతడు గతాన్ని మరింత తెలివితో, హేతుబద్ధంగా బేరీజు వేయగలడు. సంకుచిత, చాందస ధోరణులన్నిటిని క్రమంగా తిరస్కరించగలడు. శకలీకరణను తోసి రాజని సకలీకరణ వైపు నిగ్రహంతో పయనించగలడు. ప్రకృతితో తన బంధుత్వానికి కొత్త భాష్యం చెప్పుకొని 'ఆకులో ఆకుగా, పువ్వులో పువ్వుగా' మారగలడు. పరాయీకరణ నుంచి సర్వ స్వతంత్రుడిగా మేలుకోగలడు. ఒక మహెూన్నత మానవ ప్రపంచం వైపు నిశ్చయంగా అడుగులు వేయగలడు. అయినా కాలం ప్రవహిస్తూనే ఉంటుంది. అన్నిటిని కడుపులో నిర్మమకారంగా దాచుకుంటూనే వుంటుంది. కొత్త తరానికి పాఠాలు చెబుతూనే వుంటుంది.



## బాల్యంలో చక్కెర నియంత్రణతో మధుమేహానికి చెక్!

న్యూఢిల్లీ: చిన్నారుల జీవితంలోని తొలి వెయ్యి రోజులు చక్కెరను నియంత్రించడం, ఇంకా చెప్పాలంటే మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి రెండేళ్లపాటు చక్కెర తీసుకోవడాన్ని తగ్గిస్తే పెద్దయ్యాక దీర్ఘకాలిక వ్యాధుల ముప్పును గణనీయంగా తగ్గించవచ్చని తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. 'సైన్స్' జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. ప్రారంభ జీవితంలో చక్కెరను తీసుకోవడం తగ్గిస్తే టైప్-2 డయాబెటిస్ ముప్పును 35 శాతం, రక్తపోటును 20 శాతం తగ్గించవచ్చు. వీటి రాకను కూడా ఆలస్యం చేయవచ్చు. సౌత్ కాలిఫోర్నియా యూనివర్సిటీ నిర్వహించిన ఈ అధ్యయనం ప్రకారం చక్కెరను తగ్గించడం వల్ల పిల్లల్లో ఊబకాయం వచ్చే ప్రమాదం 30 శాతం తగ్గింది. రెండో ప్రపంచ యుద్ధం నుంచి కోలుకుంటున్న సమయంలో యూకేలో చక్కెర రేషన్ కారణంగా దాదాపు 60 వేల మంది ప్రభావితమయ్యారని పరిశోధకులు తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) మార్గదర్శకాల ప్రకారం రెండేళ్లలోపు చిన్నారులు అదనపు చక్కెర తీసుకోకూడదు. పెద్దలు ఏడు స్పూన్లకు మించి చక్కెర తీసుకోకుండా లక్ష్యం పెట్టుకోవాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ 12 స్పూన్లకు మించి లేదా 50 గ్రాములకు మించి చక్కెర తీసుకోకూడదు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేలు... పీఛే మూడ్..?

**హైదరాబాద్ కాగజ్‌నగర్,తెలంగాణ దిశ:** తెలంగాణలో ప్రభుత్వం మారిన తర్వాత రాజకీయాల్లో మార్పు కనిపించింది. పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆపార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇలా చేరిన వారిని బీఆర్ఎస్ హైకమాండ్‌కు అత్యంత సన్నిహితులైన వారు ఉన్నారు. అదే సమయం లో ఇంకా చాలా మంది చేరేందుకు సిద్ధంగా ఉన్నారని గతంలో కేసీఆర్ చేసినట్లుగా బీఆర్ఎస్ఎల్పీని విలీనం చేసుకుంటారన్న ప్రచారం జరిగింది. కానీ ఫిరాయింపుల నెంబర్ పది మందితోనే ఆగిపోయింది. ఇప్పుడు చేరిన ఆ పదిమంది లోనూ కొంత మంది వెనక్కి వెళ్తున నారన్న ప్రచారం ఊపందుకుందిదానం నాగేందర్ కాంగ్రెస్ కు వెల్లగా దూరమవుతున్నారని ఆయన మాటల్ని బట్టి రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా ఉంటూ సికింద్రాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేసి కిషన్ రెడ్డికి గట్టిపోటీ ఇచ్చారు. అయితే తనకు కాంగ్రెస్ సరైన ప్రాధాన్యం ఇవ్వడం లేదని అనుకుంటున్నారు. అసలు పట్టించుకోవడంలేదన్న ఉద్దేశంతో మళ్లింది కొత్త కొత్త ప్రకటనలు ప్రారంభించారు. కేటీఆర్ ప్రకటనలను సమర్థిస్తూ మీడియాతో మాట్లాడుతున్నారు. ఫార్ములా ఈ రేసు వల్ల హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందని.. అందుకే తాము నిధులు మంజూరు చేశామని కేటీఆర్ చెబుతున్నారు. ఇదే వాదనను దానం నాగేందర్ సమర్థించారు. ఫార్ములా ఈవల్ల హైదరాబాద్ ఇమేజ్ పెరిగిందన్నారు. అదే సమయంలో హైడ్రా పై కూడా నాగేందర్ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.దీని వల్ల ప్రజలకు.. హైదరాబాద్‌కు చాలా నష్టం జరుగుతోందన్నారు. యూట్యూబ్ చానళ్లకు ఇంటర్వ్యూలు ఇస్తూ ఆయన కొన్ని వ్యాఖ్యలు చేస్తున్నారు. అసెంబ్లీలో కేటీఆర్ పై బూతులు మాట్లాడిన వైనం, హెచ్చరించిన వైనం తప్పేనని.. ఆ విషయంలో తాను కేటీఆర్ ను వ్యక్తిగతంగా కలిసి క్షమాపణలు చెప్పానని అంటున్నారు. దానం నాగేందర్ తీరు చూస్తే.. ఏదో తేడాగా ఉందన్న అభిప్రాయానికి కాంగ్రెస్ నేతలు వస్తున్నారు. గద్వాల నుంచి బండ్ల కృష్ణమోహన్ రెడ్డి బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఓ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ తో మళ్లీ టచ్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించారు. బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరికను కాంగ్రెస్ క్యాడర్ వ్యతిరేకించింది. పార్టీలో చేరిన తర్వాతకూడా ఎవరూ ఆయనను కలిసేందుకు రాలేదు. చివరికి ఆయనపై పోటీ చేసి ఓడిపోయిన సరితా తిరుపతయ్య కూడా ఆయన కాంగ్రెస్ లో చేరేందుకు అంగీకరించలేదు. వీరెవరినీ కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం సముదాయించలేదని.. కాంగ్రెస్ లో ఇమడలేని పరిస్థితులు కల్పిస్తున్నారని బండ్ల కృష్ణమోహన్ రెడ్డి భావిస్తున్నారు. అప్పట్లోనే మంత్రి జూపల్లి కృష్ణారావు ఆయనతో చర్చించి.. రాజకీయంగా హడావుడి నిర్ణయాలు తీసుకుని నష్టపోవద్దని నచ్చచెప్పారు. కారణం ఏదైనా పది మంది ఎమ్మెల్యేలు ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరిపోయారు

## బీదర్ గ్యాంగ్ కోసం వేట..!

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** హైదరాబాద్ నడిబొడ్డున పోలీసులపై కాల్పులు జరిపి తప్పించుకున్న బీదర్ గ్యాంగ్ కోసం వేట కొనసాగుతోంది. కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చేపడుతున్నారు. కాల్పులు జరిపిన నిందితులు బోర్డర్ దాటిపోకుండా కట్టడి చర్యలు చేపట్టారు. ప్రత్యేకంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి ప్రతి వాహనాన్ని చెక్ చేస్తున్నారు.బీదర్ పోలీసులపై బీదర్‌కు చెందిన నిందితులు కాల్పులు జరిపారు. బస్‌లో కాల్పులు జరపడంతో సంచలనంగా మారింది. ఇది వేరే రాష్ట్రానికి చందిన వారు అయినప్పటికి హైదరాబాద్‌లో జరగడంతో తెలంగాణ పోలీసులకు ఈ కేసు ప్రతిష్టాత్మకంగా మారిపోయింది. అందుకే బీదర్ పోలీసుల నుంచి స్టేట్‌మెంట్ తీసుకున్న పోలీసులు వారి ఇచ్చిన క్లూస్ ఆధారంగా విచారణ చేపట్టారు. కర్ణాటకలోని బీదర్‌లో ఏటీఎం వాహనంపై కొందరు దుండగులు అటాక్ చేసి నగదు మాయం చేశారు. 93 లక్షలతో ఉడాయించారు. వాళ్ల ఫోన్‌లు ట్రాప్ చేసిన పోలీసులు వారంతా హైదరాబాద్‌లో ఉన్నట్టు గుర్తించారు. అందుకే వారిని పట్టుకునేందుకు బీదర్ పోలీసులు హైదరాబాద్ వచ్చారు. అఫ్జల్ గంజ్‌లోని ఓ ట్రైవెల్స్ ఆఫీస్ వద్ద పోలీసులను చూసిన దుండగులు కాల్పులు జరిపాడు. బీదర్‌లోని శివాజీ చౌక్ మధ్యాహ్నం దోపిడీ జరిగింది. ఓ ఏటీఎంలో నగదు నింపేందుకు డబ్బులు తీసుకొస్తున్న సిబ్బందిపై ఇదే ముఠా కాల్పులు జరిపి డబ్బులు ఎత్తుకెళ్లింది. అక్కడ ఓ బైక్‌పై పారిపోయారు. ఈ కాల్పుల్లో ఓ వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. మరో వ్యక్తి కూడా తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయాడు. అలా బీదర్‌లో చోరీకి పాల్పడిన దుండగులు బైక్‌పై హైదరాబాద్ వచ్చారు. వారి కదలికలను సీసీ టీవీ ఫుటేజ్ ద్వారా తెలుసుకున్న పోలీసులు వారంతా హైదరాబాద్‌లో ఉన్నట్టు తేల్చారు. తీరా వాళ్లు వచ్చి గాలింపు చర్యలు చేపడుతుంటే వారిపైనే కాల్పులు జరిపి రెండు రాష్ట్రాల పోలీసులకకు మోస్ట్ వాటెండ్‌గా మారిపోయారు. ఇదే విషయాన్ని బీదర్ పోలీసుల నుంచి స్టేట్మెంట్ తీసుకున్న హైదరాబాద్ పోలీసులు అణువణువూ గాలిస్తున్నారు. ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి మాట్లాడుతూ నిందితుల కోసం ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడంతోపాటు నాలుగు బృందాలు ఫామ్ చేసినట్టు వెల్లడించారు. అనుమానం వచ్చిన ప్రతి వాహనాన్ని గాలిస్తున్నామని అన్నారు.ఆయుధాలు అక్రమంగా అమ్మే వ్యక్తిని పట్టుకొని 24 గంటలు గడవక ముందే ఇలా కాల్పులు జరగడం పోలీసులు హై అలర్ట్ అయ్యారు. నేరేడ్‌మెట్ రాచకొండ కమిషనరేట్ పోలీసులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన హరేకృష్ణ యాదవ్ అనే పాతికేళ్ల కుర్రాడిని అరెస్టు చేశారు. రాంపూర్ బోహాల్ ఉండే ఈవ్యక్తి ఆరేళ్ల క్రితం హైదరాబాద్ వచ్చాడు. ఇక్కడ సంపాదన ఖర్చులకు సరిపోవడం లేదని మళ్లీ ఊరెళ్లిపోయాడు. అక్కడే ఆయుధాలు విక్రయించే గ్యాంగ్‌తో చేతులు కలిపాడు. షాపూర్ గ్రామానికి చెందిన సంపత్‌యాదవ్ వద్ద రూ.20వేలకు .32ఎం.ఎం, ఒక తపంచా, 10 బుల్లెట్లు కొన్నాడు. వాటిని అమ్మి సొమ్ము చేసుకోవాలనుకున్నాడు. విషయాన్ని గ్రహించిన పోలీసులు అరెస్టు చేశారు. ఇది జరిగిన 24 గంటల్లోనే కాల్పులు పోలీసులను పరుగులు పెట్టించాయి.


## మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం

**మెప్మా సభ్యులతో ప్రత్యేక డ్రైవ్**

**ప్రతి మహిళకు వ్యక్తిగత రుణాలకు అవకాశం**

**హైదరాబాద్ కాగజ్‌నగర్,తెలంగాణ దిశ:** రాష్ట్రంలోని ప్రతి పేదింటి మహిళా ఆర్థికాభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నగర, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే మహిళలకు పేదవర్గాలకు చెందినవారైతే చాలు. తెల్లకార్డు తప్పనిసరిగా ఉండి తీరాలి. దీంతో పాటుగా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులై ఉండాలి. ఈ పథకానికి అర్హులైఉండి కూడా డ్రాక్రా గ్రూపుల్లో లేమని సిటీలు, పట్టణాల్లోని మహిళలు చింతించాల్సిన అవసరం లేదు. అలాంటి వారి కోసం ప్రభుత్వమే తగిన ఏర్పాట్లు చేసింది. కొత్తగా డ్వాక్రా గ్రూపుల్లో సభ్యత్వం పొందడానికి,స్వయంసహాయక సంఘాల ఏర్పాటుకు మెప్మా (పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ – సహకరిస్తుంది.అర్హురాలైన ప్రతి మహిళలకూసభ్యత్వం కల్పించిపథక ప్రయోజనాలు అందేలా చూస్తుంది. కొత్తగా డ్వాక్రా సంఘాల్లో చేరాలని ఆశించే మహిళలు ఎక్కడికో వెళ్లాల్సిన పనిలేదు. మెప్మా ప్రతినిధులే మీ ఇంటికి వచ్చి ఆ అవకాశం కల్పిస్తారు. ఇందుకోసం ప్రత్యేక డ్రైవ్‌ని ప్రారంభించింది ప్రభుత్వం. జనవరి చివరి వరకూ చేపట్టే ఈ డ్రైవ్‌లో భాగంగా మెప్మా ఉద్యోగులు, సిబ్బందీ ఇంటింటికీ వెళ్లి ప్రత్యేక సర్వే నిర్వహిస్తారు. డ్వాక్రా గ్రూపుల్లో లేని మహిళల వివరాలు సేకరించి నెలాఖరు కంతా ఆ డేటా మొత్తం ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆసక్తి ఉండి అర్హులైతే చాలు. మెప్మా సభ్యులే వారిని స్వయం సహాయక సంఘాల్లో చేర్చుతారు. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మెప్మానే అర్హులైన మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్పించి రుణాలు ఇప్పిస్తుంది. గడువులోగా పని చేయాలని తెలంగాణ ప్రభుత్వం రూల్ పెట్టడంతో వీలైనంత త్వరగా ఈ పని పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తోంది మెప్మా. ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా.. కొత్తగా డ్వాక్రా గ్రూపులో సభ్యత్వం పొందిన ప్రతి మహిళకు రూ.3.50 లక్షల వ్యక్తిగత రుణం ఇస్తారు. గరిష్ఠ రుణ పరిమితి రూ.15లక్షల వరకూ ఉంటుంది. మెప్మా స్వయం సహాయక సంఘాలకు లభించే అన్ని ప్రయోజనాలూ వీరికి లభిస్తాయి. ఈ పథకం పొందినవారు ప్రమాదవశాత్తూ మరణిస్తే కుటుంబ సభ్యులకు రూ.10 లక్షల బీమా పరిహారం దక్కుతుంది. సాధారణ మరణం అయితే రూ.2 లక్షల బీమా పరిహారం ఇస్తారు. తెల్లరేషన్ కార్డు తప్పనిసరిగా ఉండాలి. మెప్మా ద్వారా డ్వాక్రా సంఘాల్లో చేరి ఉండాలి.ఇందిరా మహిళాశక్తి పథకం కింద రుణం తీసుకునే మహిళ.. ఏదైనా వ్యాపారం మొదలుపెట్టవచ్చు. పెద్ద వ్యాపారం చెయ్యాలనే ఆలోచన ఉన్నవారు మెప్మా ఉద్యోగుల సహాయంతో భారీ మొత్తంలో రుణాలు పొందవచ్చు. మరిన్ని వివరాలకు మెప్మా టోల్ ఫ్రీ నంబర్ 040 1234 1234కి కాల్ చేయవచ్చు.


## మున్సిపలిటీలో తొమ్మిది గ్రామాల విలీనం..!




**నర్సంపేట కాగజ్‌నగర్,తెలంగాణ దిశ:** నర్సంపేట మున్సిపాలిటీని విస్తరిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది గ్రామాలను విలీనం చేస్తూ గెజిట్ విడుదల చేసింది.నర్సంపేట పట్టణ సమీపంలోని మదన్నపేట, నాగుర్లపల్లి, మహేశ్వరం, ముగ్దంపురం, రాజపల్లి,ముతతోజిపేట, రాజుపేట,రాము లునాయక్ తండా, పర్శునాయక్ తండాలను విలీనం చేశారు. నర్సంపేటలో ప్రస్తుతం 44 వేల జనాభా ఉండగా విలీన తొమ్మిది గ్రామాలు కలుపుకొని 60 వేల జనాభా దాటానుందని అధికారులు తెలిపారు. గతంలో గ్రేడ్ 3లో ఉన్నటువంటి మున్సిపాలిటీ గ్రేడ్ 2కు అప్ గ్రేడ్ అయ్యే అవకాశం ఉందని దీనితో కేంద్ర ప్రభుత్వం నుంచి అదనపు నిధులు వచ్చేవకాశం ఉంటుందని అధికారులు తెలిపారు.

## నిబంధనలు పాటించని తాగునీటి శుద్ధి ప్లాంట్లు నిర్వాహకులు..

**మణుగూరు,తెలంగాణ దిశ:** వాటర్ శుద్ధి ప్లాంట్ నుంచి కొనుగోలు చేస్తున్న త్రాగునీటి వినియోగం నేడు సర్వసాధారణమైంది ఆరోగ్య రక్షణ దృశ్య ప్రజల తమ దైనందిన జీవితంలో దీన్ని భాగంగా చేసుకుంటున్నారు దాదాపు ప్రతి పల్లెలో కూడాప్లాంట్ వెలిశాయి కొన్నిచోట్ల నీటితోపాటు అనారోగ్యాన్ని కొనుక్కొని వస్తున్నామని విషయాన్ని ప్రజలు గ్రహించడం లేదు మండలంలో కొందరు నిర్వాహకులు నిబంధనలకు తెలియదు ప్రజారోగ్యంతో చెలగాట మాడు తున్నారు నిబంధనలు పాటించకుండా వ్యాపారం చేస్తున్నారు వేసవిలో మంచి నీటి వినియోగం ఎక్కువగా ఉండడంతో మణుగూరు పరిసర ప్రాంతాల్లో ప్రస్తుత నీటి వ్యాపారం జోరుగా సాగుతుంది డబ్బాను పట్టణంలో పల్లెల్లో10 నుంచి 15 రూపాయల వరకు విక్రయిస్తున్నారు మణు గూరులో సుమారు 25 కు పైగా మినరల్ వాటర్ ప్లాంట్ లు ఉన్నాయివీటిల్లో చాలా వాటికి అనుమతులు లేవు గతంలో నిర్వాహ కులే ఇంటింటికి క్యాన్లు సరఫరా చేసేవారు అలవాటు పడిన తర్వాత చాలాచోట్ల ప్రజలే ప్లాంట్ల వద్దకు వెళ్లి మంచినీరును తీసుకొచ్చుకుం టున్నారు. తాగునీటి సిద్ధి ప్లాంట్ నిర్వాహకులు శుద్ధ జలం ప్లాంట్లు ఏర్పాటుకు బి ఐ ఎస్ (బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్) అనుమతి తప్పనిసరి క్రమబద్ధీకరిం చుకోవాలి ప్లాంట్ ఏర్పాటు కోసం పక్కా భవనం ఉండాలి ఎటు చూసినా 15 అడుగుల వైశాల్యంతో విశాల గది ఏర్పాటు చేసుకోవాలి నిత్యం గోరువెచ్చని నీటితో క్యాన్లను శుభ్రం చేయాలి నీటిని నింపేందుకు శుద్ధికి వేరువేరు యూనిట్లు ఏర్పాటు చేసుకోవాలి శుద్ధి కోసం రసాయనాలు మోతా దుని కలిపేందుకు రెండు ప్రయోగశాలలో తప్పనిసరి ఇందులో రసాయన శాస్త్రం,మైక్రో బయాలజీలో పీజీ పూర్తి చేసిన ఇద్దరు




నిపుణులు ని యమించాలి ప్రత్యేక రిజిస్టర్ నిర్వహిస్తూ అందులో నీటి పరీక్ష వివరాలు పొందపరచాలి ఆరు నెలలకోసారి ప్రయోగశాలలో శుద్ధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి కానీజిల్లాలో వేళ్ళ మీద లెక్కించగలిగే సంఖ్యలో ప్లాంట్లకే బిఎస్ఐ అనుమతులు ఉన్నాయి చాలా చోట్ల ఒకే గదిలో ప్లాంట్ నిర్వహిస్తున్నారు మండలంలో ఎక్కడ కూడా గోరువె చ్చనిటిని శుభ్రతకు ఉపయోగించడం లేదు ఫిల్లింగ్ ప్యూరిఫైడ్ కు అన్నిచోట్ల రెండుట్యాంకులు ఉన్నాయి ప్రయోగశాల నిపుణుల మాట నుంచి చేతికిఅందినంత పరిమాణంలో రసాయనాలు కలుపుతున్నారు రిజిస్ట ర్లు నిర్వహణ ఎక్కడ అమలు కావడం లేదు. పర్యవేక్షణ కొరడంటం తో ఆరు నెలలకు ఒకసారి పరీక్షలు జాడే కరువైంది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215